



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 335 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ శనివారం 3 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-


### అమిత్ షాతో విజయసాయిరెడ్డి

# వరస భేటీలు!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : వైసీపీలో నంబర్ టూగా చలామణీ అవుతున్న ఆ పార్టీకి రాజ్యసభలో పక్ష నాయకుడు సాయిరెడ్డి ఢిల్లీ రాజకీయాల్లో అన్ని పార్టీలతో మంచి పరిచయాలు కలిగిన వారుగా ఉంటారు. ఆయన తాజాగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆగస్టు **మిగతా 2లో..**

### నాపై దాడికి ఈడీ

# ప్లాన్ చేసింది



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌లో తాను చేసిన 'చక్రవ్యూహం' ప్రసంగం **మిగతా 2లో..**



# అమరావతి నిర్మాణం వేగవంతం

యాక్షన్ ప్లాన్ రెడీ చేసిన సీఎం చంద్రబాబు!

ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ ముహుర్తం

ఏపీలో రైతులకు మరో పథకాన్ని ప్రకటించిన సీఎం

నిలిచిపోనున్న ఆరోగ్యశ్రీ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం ఇక పరుగులు పెట్టనుంది. గత ఐదేళ్ల జగన్ హయాంలో మూడు రాజధానులంటూ అమరావతిని నిర్వీర్యం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత అమరావతిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నిర్ణీత కాల వ్యవధిలో అమరావతి నిర్మాణం పూర్తి చేయాలన్న పట్టుదలతో ఉన్నారు. దీంతో అమరావతి నిర్మాణం పరుగులు పెట్టించేందకు చంద్రబాబు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. అమరావతిలో ఆగిపోయిన నిర్మాణాలు ఏవీ, ఏ పనులు ఏంత మేర పూర్తి అయ్యాయి, నిలిచిపోయిన భవనాల సామర్థ్యం ఇప్పుడు ఎలా ఉంది. మరమ్మతులు చేసి వినియోగించుకోవడానికి అవకాశం ఉందా అన్న అంశాలపై సీఆర్డీయే దృష్టి సారించింది. ఇప్పటికే అమరావతికి సంబంధించి అన్ని నివేదికలు తెప్పించుకున్న సీఎం కీలక సీఆర్డీయే సమావేశం ఏర్పాటు చేశారు. కొత్త ప్రభుత్వం



కొలువుదీరిన తరువాత సీఆర్డీఏ సమావేశం జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశానికి సీఎం చంద్రబాబుతో పాటు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహా 11మంది సభ్యులు హాజరుకానున్నారు. ఆగిపోయిన నిర్మాణాలు పనికొస్తాయా? అన్న విషయాన్ని నిర్ధారించేందుకు అమరావతికి ఐఐటీ నిపుణులు రానున్నారు. అలాగే గతంలో నిలిచిపోయిన భూసేకరణ, కొత్తగా దరఖాస్తు చేసుకున్న కంపెనీలకు భూకేటాయింపులు, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన **మిగతా 2లో..**

# బాబు మీద జగన్ ఆరోపణలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైసీపీ అధినేత జగన్ చంద్రబాబు మీద సంచలన ఆరోపణలు చేసినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి విశాఖ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక సందర్భంగా పార్టీ తరఫున అభ్యర్థిగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పార్టీ విజయం మీద జగన్ పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. వైసీపీకి స్థానిక సంస్థలలో పూర్తిగా బలం ఉందని తెలిసినా టీడీపీ పోటీ పెడుతోంది అంటే చంద్రబాబు తీరే అంత అన్నట్లుగా జగన్ వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి భారీ మెజారిటీ ఉంది. నిజానికి ఈ సంగతి తెలిసిన మరే పార్టీ పోటీకి **మిగతా 2లో..**

# వంశీ అరెస్టు తప్పదా?




**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**

కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అరెస్టుకు రంగం సిద్ధమైందా అంటే అవుననే అంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరంలో టీడీపీ కార్యాలయాన్ని వైసీపీ శ్రేణులు ధ్వంసం చేసి తగులబెట్టాయి. పలువురు టీడీపీ నేతలపై దాడులు కూడా జరిగాయి, నాడు ఈ వ్యవహారంపై పోలీసులకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదనే అభియోగాలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో నిందితులంతా **మిగతా 2లో..**

### మంద క్రిష్ణ రాజకీయ అరంగేట్రం

# ఆ పార్టీ నుంచే ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

దాదాపుగా మూడు దశాబ్దాల పాటు మంద క్రిష్ణ మాదిగ సామాజిక ఉద్యమం నడిపారు. ఎస్సీల వర్గీకరణ అన్నది అసాధ్యమైన విషయం అని మొదట్లో అంతా అనుకున్నారు. అయితే అది సుసాధ్యమని మంద క్రిష్ణ మాదిగ నిరూపించారు. ఆయన ఏపీలో చిన్నగా ప్రారంభం అయిన మాదిగ ఉద్యమాన్ని తెలంగాణా నుంచి అందుకున్నారు. వరంగల్ జిల్లా శాయంపేట లో పుట్టిన మంద క్రిష్ణ 1994లో ప్రకాశం జిల్లాలోని ఒక చిన్న గ్రామం ఈదుమూడిలో అప్పట్లో మాదిగలకు రిజర్వేషన్ల ఫలాలు అందడం లేదని దండోరా ఉద్యమం మొదలైంది. దాన్ని ఉమ్మడి ఏపీ అంతటా విస్తరింపచేసి మూడుదశాబదాల పాటు ఏక బిగిన కొనసాగించిన ఘనత మంద క్రిష్ణకే దక్కుతుంది. ఆయన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అన్న దానిని ఏర్పాటు చేసి ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లో ప్రతీ పల్లె తిరిగి సామాజిక ఉద్యమానికి ఊపిరి పోశారు. చాలా తక్కువ కాలంలోనే ఇది మహెూద్యమంగా **మిగతా 2లో..**

### అధినేతల తీరుపై

# తమ్ముళ్లు జనసైనికుల్లో అంతర్మథనం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : మాటలకు చేతలకు మధ్య తెలుగుదేశం అధినాయకత్వం సతమతమవుతోందా? తాము అధికారంలోకి వచ్చినంతనే తాట తీస్తామన్న మాటను జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేరుగా చెబితే దాదాపుగా **మిగతా 2లో..**



# బొత్సకు ఎమ్మెల్సీ జగన్ చాన్స్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల కోటాలో జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వైసీపీ తరఫున అభ్యర్థి ఖరారు అయ్యారు. సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు జగన్ చాన్స్ ఇచ్చారు. తాడేపల్లిలోని వైసీపీ పార్టీ ఆఫీసులో విశాఖ జిల్లాకు చెందిన పార్టీ నాయకులతో శుక్రవారం జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి విషయంలో అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. చివరికి సీనియర్ నేత బొత్స పేరుని ఖరారు చేశారు. విశాఖ ఎమ్మెల్సీ **మిగతా 2లో..**



# ఏపీలో కొత్త సంప్రదాయం

### కామ్రేడ్లపై పోలీసుల ఓవరాక్షన్‌కు లోకేశ్ సారీ!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : తాజాగా చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మడకశిర పర్యటనకువెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి పోలీసులు స్థానిక కమ్యునిస్టు నేతల్ని.. ప్రజాసంఘాల వారిని అరెస్టు చేశారు. ఇప్పటి రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. గతంలో రాజకీయ వైరం.. వ్యక్తిగత వైరాల మధ్య విభజన రేఖ చాలా స్పష్టంగా ఉండేది. ఇప్పుడు అది పూర్తిగాచెరిగిపోయిన సంగతి తెలిసిందే. ఆ మాటకు వస్తే.. ఏ చిన్న అవకాశం లభించినా రాజకీయ వైరాన్ని వ్యక్తిగతంతో రంగరించి.. బదులు తీర్చుకోవటం **మిగతా 2లో..**

# అక్కల మీద రేవంత్ కోపం



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** : తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. అధికార, విపక్ష పార్టీల విమర్శలు, ప్రతి విమర్శలు, సెటైర్లతో సాఫీగా సాగుతున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను ఉద్దేశించి ఆ అక్కలను నమ్మొద్దు అని చేసిన వ్యాఖ్యలతో సమావేశాలు వేడెక్కాయి. క్షమాపణలు కోరుతూ బీఆర్ఎస్ సభ్యులు చేసిన నిరసనలతో అసెంబ్లీ అట్టుడికింది. సభలో జరుగుతున్న చర్చ అనూహ్యంగా రేవంత్ ఎందుకు అక్కల మీదికి **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## వరస భేటీలు!

ఒకటో తేదీన నేను కేంద్ర హోం మంత్రిని కలిశాను అని సాయిరెడ్డి ట్వీట్ చేయడం కూడా జరిగింది. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలను చర్చించినట్లుగా తెలిపారు. ఇక అమిత్ షా ఇంతటి బిజీ షెడ్యూల్ లోనూ తనకు అపాయింట్మెంట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు సైతం తెలియచేశారు. ఇదిలా ఉంటే విజయసాయిరెడ్డి గత వారం రోజుల వ్యవధిలో హోంమంత్రి అమిత్ షాను కలవడం ఇది రెండోసారి. మరీ ఇలా వరస భేటీలు ఆయన అమిత్ షాతో వేస్తూండడం పట్ల ఢిల్లీ స్థాయిలోనూ ఏపీలోనూ రాజకీయ వర్గాలలో చర్చ సాగుతోంది. అమిత్ షాతో భేటీలు ఎందుకు ఏమిటి అన్నది బయటకు తెలియకపోయినా పుకారులు అయితే షికారు చేస్తున్నాయి. విజయసాయిరెడ్డి బీజేపీ గూటికి చేరుతారు అన్నదే ఆ పుకార్ల సారాంశం. వైసీపీలో కీలక నేతగా జగన్ కి అత్యంత సన్నిహితుడిగా ఉన్న విజయసాయిరెడ్డి వైసీపీ నుంచి బీజేపీ వైపు టర్న్ తీసుకుంటారా అన్నదే ఇపుడు అంతటా సాగుతున్న చర్చ. నిజంగా అలా జరిగితే కనుక వైసీపీకి అది బిగ్ షాక్ కింద లెక్క అని అంటున్నారు. అయితే విజయసాయిరెడ్డి జూలై 24న ఢిల్లీలో వైసీపీ నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి ఎంపీలను కీలక నేతలను తీసుకుని రావడంలో ముఖ్య పాత్ర పోషించారు. దీంతో పాటుగా ఇండియా కూటమిలో వైసీపీ చేరుతుందని జాతీయ స్థాయిలో మీడియా కోడై కూస్తోంది. బీజేపీ నుంచి ఏ ఒక్కరూ ఈ ధర్నాకు రాకపోవడం ఎన్డీయేకు బద్ధ వ్యతిరేక పార్టీలు హాజరు కావడం జగన్ కూడా వారితోనే గడపడంతో డౌట్లు ఎన్నో ఈ ధర్నా తరువాత అందరికీ కలిగాయి. ఏపీలో కేంద్రంలో ఉన్న ఎన్డీయే కూటమిలో తెలుగుదేశం పార్టీ ఉన్నందువల్ల బీజేపీ వ్యతిరేక వైఖరిని తీసుకోవాలని వైసీపీ ఆలోచిస్తోంది అని కూడా అంటున్న నేపథ్యం ఉంది. దాంతో పాటుగా ఇండియా కూటమికి అనుకూలంగా విజయసాయిరెడ్డి వంటి వారు కూడా ఆయా సందర్భాల్లో ప్రకటనలు చేసినట్లుగా చెబుతున్నారు. అంతే కాదు లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు ఇవ్వాలని కూడా ఇండియా కూటమికి మద్దతుగా విజయసాయిరెడ్డి డిమాండ్ చేసిన విషయాన్ని అంతా గుర్తు చేస్తున్నారు.

## ప్లాన్ చేసింది

అనంతరం తనపై దాడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్లాన్ చేసిందని ఆరోపించారు. తనపై దాడికి ప్లాన్ చేస్తున్నట్లు ఈడీ అంతర్గత వర్గాల ద్వారా తెలిసిందని అన్నారు. చాయ్, బిస్కెట్లతో అధికారుల కోసం ఉత్సాహంతో ఎదురుచూస్తుంటానని ఆయన చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన శుక్రవారం స్పందించారు. "నా చక్రవ్యూహ ప్రసంగం నచ్చలేదు. నాపై దాడికి ప్లాన్ చేసినట్టు ఈడీ అంతర్గత వర్గాల ద్వారా తెలిసింది. ఛాయ్, బిస్కెట్లతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటాను" అని అన్నారు. కాగా జులై 29న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్ 2024పై రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ విమర్శల దాడి చేశారు. బీజేపీ పార్టీ కమలం సింబల్‌ను ప్రదర్శించిన ఆయన.. 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం సిద్ధమైందని విమర్శించారు.వేల సంవత్సరాల క్రితం కురుక్షేత్ర యుద్ధంలో అభిమన్యుడిని ఆరుగురు వ్యక్తులు చక్రవ్యూహంలో బంధించి చంపారని, తాను కొంచెం పరిశోధన చేసి చక్రవ్యూహాన్ని కనిపెట్టానని, 'పద్మవ్యూహం' అని కూడా పిలవొచ్చని అన్నారు. "పద్మవ్యూహం అంటే 'కమలం ఏర్పడటం'. 21వ శతాబ్దంలో ఒక కొత్త 'చక్రవ్యూహం' ఏర్పడింది.

## వేగవంతం

15వేల కోట్ల నిధుల వ్యయం , అందుకు విధి విధానాలతో పాటు ఈ సమావేశంలో విధానపరమైన నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. నిర్మాణాల విషయంలో సీఎం అక్కడికక్కడే సూచనలు చేసే వీలుందని అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమరావతి నుండే అన్ని కార్యకలాపాలు జరిగేలా చూడాలని చంద్రబాబు భావిస్తున్నారు. అలాగే శాశ్వత నిర్మాణాలను నిర్దుష్ట గడువులోగా పూర్తి చేయాలని సీఎం ఇప్పటికే సీఆర్డీఏకు సూచించారు. అవసరం అయితే సీఆర్డీఏలో ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని కూడా ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

**ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ ముహూర్తం ఖరారు :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన మద్యం విధానానికి త్వరలో మంగళం పాడేందుకు కూటమి సర్కార్ సిద్ధమవుతోంది. దీని స్థానంలో కొత్తగా మరో ఎక్సైజ్ పాలసీని అమల్లోకి తెచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందుకోసం ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం విధానాన్ని అధ్యయనం చేసేందుకు నాలుగు బృందాల్ని ఏర్పాటు చేసింది. ఇందులో ఒక్కో టీమ్ లో ముగ్గురు అధికారుల చొప్పున ఉన్నారు. వీరు పది రోజుల్లో ఆయా రాష్ట్రాల్ని సందర్శించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు. దీని ఆధారంగా కొత్త ఎక్సైజ్ పాలసీ రూపుదిద్దుకోనుంది. ఏపీలో ప్రస్తుతం గత వైసీపీ మద్యం పాలసీయే అమలవుతోంది. దీని ప్రకారం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలున్నాయి. గతంలో వైసీపీ అధికారంలోకి రాకముందు ప్రైవేటు కాంట్రాక్టర్లు వేలం ద్వారా మద్యం షాపుల్ని చేజిక్కించుకునేవారు. కానీ వైసీపీ ప్రభుత్వం మాత్రం ఈ విధానం రద్దు చేసి తామే మద్యం వ్యాపారం చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా భారీ ఎత్తున సిబ్బందిని కూడా నియమించుకుంది. ఇప్పుడు వీరిని తొలగించి ప్రభుత్వం తిరిగి ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్టులు ఇచ్చే అవకాశముంది. గతంలో దశలవారీ మద్య నిషేదం అమలు చేస్తామని అధికారం చేపట్టిన వైసీపీ సర్కార్.. ఆ తర్వాత అరకొరగా షాపులు తగ్గించి తిరిగి వాటిని పెంచేసింది. నాసిరకం బ్రాండ్లను తెచ్చి అసలు బ్రాండ్లను రాష్ట్రంలోకి రానివ్వకుండా అడ్డుకుంది. మద్యం పంపిణీ, సరఫరాపై తీవ్ర ఆంక్షలు విధించింది. దీని వల్ల దొడ్డిదారిన ప్రభుత్వ పెద్దలకు మాత్రమే లబ్ది చేకూరింది. దీంతో ఇప్పుడు తిరిగి కూటమి సర్కార్ వేలం పాట నిర్వహించి మద్యం షాపుల్ని ప్రైవేటుకు కట్టబెట్టనుంది. ఈ మేరకు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసేందుకు నాలుగు టీమ్స్ ఏర్పాటు చేసింది. ఈ టీమ్స్ నివేదిక ఆధారంగా అక్టోబర్ 1 నుంచి కొత్త విధానం అమలు చేయనుంది.

**ఏపీలో రైతులకు మరో పథకాన్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత చంద్రబాబునాయుడి ఆలోచనా విధానం మారింది. గతంలో సంక్షేమ పథకాలకన్నా అభివృద్ధి పనులకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. ఇప్పుడు మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను కూడా సమాంతరంగా అమలు చేస్తానని ప్రకటించారు. అందుకు తగ్గట్లుగా కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వరుసగా పథకాలను ప్రకటించుకుంటూ వస్తున్నారు. ఇప్పటికే పెంచిన పింఛన్లు ఇవ్వడంతోపాటు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించనున్నారు.

**ఏపీలో నిలిచిపోనున్న ఆరోగ్యశ్రీ? :** ఈ పథకాల కోవలో తాజాగా రైతులకు సంబంధించి మరో పథకం చేరింది. సూక్ష్మ సేద్య పథకాన్ని (డ్రిప్ ఇరిగేషన్) శుక్రవారం నుంచే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. దీని ప్రకారం రైతులు తమ వాటాను చెల్లిస్తే మిగతా పరికరాలను ప్రభుత్వమే వివిధ కంపెనీల ద్వారా అందజేస్తుంది. అందుకు సంబంధించిన ఖర్చులను తానే పెట్టుకుంటుంది. ఉద్యాన రంగాన్ని ప్రోత్సహించాలని, అవసరం ఉన్న ప్రతి రైతుకు దీన్ని అమలు చేయాలని చంద్రబాబు ఉద్యానశాఖ అధికారులకు సూచించారు.

**ఏడున్నర లక్షల ఎకరాల్లో :** రెండున్నర లక్షల ఎకరాల్లో దీన్ని అమలు చేయాలని అధికారులు భావించగా చంద్రబాబు మాత్రం ఏడున్నర లక్షల ఎకరాలకు పెంచారు. పరికరాలు సరఫరా చేసే కంపెనీలకు గత ప్రభుత్వం రూ.1167 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం రూ.175 కోట్లు చెల్లించామని, మిగతా మొత్తాన్ని విడతల వారీగా చెల్లిస్తామని అధికారులు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తమకు నమ్మకముందని, అవసరమైన పరికరాలను వెంటనే అందజేస్తామని కంపెనీల ప్రతినిధులు హామీ ఇచ్చారు. అమరావతి రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలును మరో ఐదు సంవత్సరాలకు ప్రస్తుత ప్రభుత్వం పెంచింది. గతంలో పది సంవత్సరాలకు ఇస్తామని హామీ ఇవ్వగా, గత ఐదేళ్లు ఎటువంటి పనులు జరగకపోవడంతో మరో ఐదు సంవత్సరాలు కౌలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ఏపీలో రైతు భరోసా అప్పుడే అమలు :** ఏపీలో కొత్త ప్రభుత్వం రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవగా మార్చారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ వెబ్ సైట్‌లో మార్పులు చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని 2019లోనే చంద్రబాబు ప్రభుత్వం తీసుకువచ్చింది. తాము అధికారంలోకి వస్తే రైతులకు ఏటా రూ.20వేలు అందిస్తామని టీడీపీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు 'సూపర్‌సిక్స్'లో ప్రకటించారు. అయితే, ఈ పథకం అమలు ఎప్పుడు. ప్రభుత్వంలో ఏం జరుగుతోంది. చికెన్ బోన్స్ తింటున్నారా? ఇవి తప్పక తెలుసుకోండి!! ప్రభుత్వ సాయం కోసం రైతులకు ప్రతిఏటా రూ.20 వేలు సాయం చేస్తామన్న టిడిపి కూటమి ఎన్నికల హామీ సందిగ్ధంలో పడింది. మరో నాలుగు నెలలకు పభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్ తెచ్చిన నేపథ్యంలో ఈ పథకం అమలు ఎప్పుడు చేస్తారనేది స్పష్టత రావటం లేదు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలకు నిధుల ఖర్చు నిమిత్తం సర్కారు ఆర్డినెన్స్ ద్వారా ఆమోదం తీసుకున్నందున నవంబర్ లోపు రైతులకు చేస్తామన్న సాయం అందే అవకాశం లేదని తెలుస్తోంది. పోనీ పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాకనైనా ఈ ఏడాదిలో రైతులకు సాయం చేస్తారా లేదా అనే సందేహాలు మొదలయ్యాయి. ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ ముహూర్తం ఖరారు-మళ్లీ ప్రైవేటుకు టెండర్లు ? ఆర్థిక సమస్యలతో ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో..బయటా తాము హామీలు ఇచ్చామని..కానీ, ఖజానా లో నిధులు లేవని పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే అన్నదాతలకు సాయం ఇప్పుడప్పుడే కాదని అర్థమవుతోందని ప్రభుత్వంలో చర్చ జరుగుతోంది. ఖరీఫ్ సీజన్ మధ్యలోకొచ్చింది. సెప్టెంబర్ నెలాఖరుతో పంటల సాగుకు సమయం ముగుస్తుంది. వైపు భారీ వర్షాలు, వరదల వలన సాగైన పంటలు నీటిపాలయ్యాయి. సుమారు లక్ష ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అసెంబ్లీలో సిఎం ప్రకటించారు. నష్టపరిహారంపై (ఇన్‌పుట్ సబ్సిడీ) ఇంకా ప్రభుత్వంలో కదలిక లేదు. అమలు అప్పుడేనా మరోవైపు 2022-23 రబీ, 2023 ఖరీఫ్, 2023-24 రబీ పంటల బీమా క్లెయిములు పెండింగ్‌లో ఉన్నాయి. పంట రుణాలపై 'సున్నా వడ్డీ' రీయింబర్స్‌మెంట్ అలాగే ఉంది. బ్యాంకులు రైతులకు రుణాలివ్వట్లేదు. కౌలు రైతులకైతే ఆ వసతులు అసలే లేవు. దాంతో రైతులు ఖరీఫ్ పెట్టుబడుల కోసం వెతుకులాటలో ఉన్నారు. ప్రభుత్వం అందిస్తామన్న సాయం రూ.20 వేల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రైతులకు చేస్తామన్న సాయంపై ఇప్పటి వరకు ప్రభుత్వంలో కనీసమాత్రపు చర్చ లేదు. కేంద్రం ఇచ్చే పిఎం కిసాన్‌తో కలిపా, కలపకుండానా, కౌలు రైతులకు ఇస్తారా లేదా అనేదానిపై ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తేనే స్పష్టత వస్తుంది. అన్నీ చూసుకొని రానున్న జనవరిలో, సంక్రాంతికి కొంచెం అటూ ఇటూగా రైతు సాయం విడుదల చేస్తారనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

## జగన్ ఆరోపణలు

సిద్ధపడదు, కానీ చంద్రబాబు మాత్రం నైతిక విలువలను ఏ మాత్రం పాటించే వారు కాదని జగన్ హాట్ కామెంట్స్ చేసినట్లుగా తెలుస్తోంది. ఏ మాత్రం బలం లేని చోట తమ అభ్యర్థిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారని అంటున్నారు. అడ్డగోలుగా గెలవడం ప్రలోభాలు బెదిరింపులు చేయడం బాబు నైజమని కూడా జగన్ అన్నట్లుగా చెబుతున్నారు. చంద్రబాబు కుయుక్తులు కుట్రలనే ఎపుడూ నమ్ముకుంటారని కూడా జగన్ వ్యాఖ్యానించినట్లుగా చెబుతున్నారు. అందువల్ల వైసీపీకి ఈ ఉప ఎన్నికలు చాలా కీలకమని ఆయన అన్నట్లుగా చెబుతున్నారు. పార్టీ నేతలు అంతా ఐక్యంగా ఉండాలని ఆ విధంగా ధీటుగా పనిచేస్తేనే విజయం సాధ్యపడుతుందని జగన్ సూచించినట్లుగా చెబుతున్నారు. మొత్తం మీద చూస్తే చంద్రబాబు విషయంలో జగన్ అదే ఫైర్ తో దూకుడుగా కామెంట్స్ చేస్తున్నారు. భారీ ఓటమి తరువాత టీడీపీ అధికారం చేపట్టింది, తిరుగులేని విధంగా తయారైంది. కనీసంగా ఎదిరించే పరిస్థితి అయితే వైసీపీకి లేదు. దాంతో కూటమి ముందుకు దూసుకుని పోతూండంగా ఏ మాత్రం కంట్రోల్ చేయలేని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఉప ఎన్నికలను వైసీపీ ఒక విధంగా అగ్ని పరీక్షగానే తీసుకుంది. గెలవడం కోసం వైసీపీ సీనియర్ నేత బొత్సను రంగంలోకి దింపడం కూడా అందుకే అని అంటున్నారు.

## వంశీ అరెస్టు తప్పదా?

వల్లభనేని వంశీ అనుచరులు కావడంతో వారిని వదిలేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిందితులపై చర్యలు చేపట్టింది. గన్నవరంలో టీడీపీ కార్యాలయం ధ్వంసం, దహనం కేసులకు సంబంధించి పలువురు వైసీపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో బాపులపాడు మండల పరిషత్ అధ్యక్షుడు నగేశ్ కూడా ఉన్నాడు. కాగా ఈ కేసులో ఇప్పటివరకు వల్లభనేని వంశీని అరెస్టు చేయలేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గన్నవరంలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత నుంచి ఆయన హైదరాబాద్ లోనే ఉంటున్నారని చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక విజయవాడలో వల్లభనేని వంశీ ఉండే అపార్టుమెంటుపైకి కొందరు రాళ్లు రువ్వారు. దీంతో వల్లభనేని వంశీ కుటుంబంతో సహా హైదరాబాద్ వెళ్లిపోయారని అంటున్నారు. వాస్తవానికి హైదరాబాద్ లో కూడా వంశీ లేరని.. ఆయన అమెరికా వెళ్లిపోయారని చెబుతున్నారు. కాగా టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి వల్లభనేని వంశీని పోలీసులు 71వ ముద్దాయిగా చేర్చారు. ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కాగా ప్రత్యక్షంగా, నేరుగా టీడీపీ కార్యాలయంపై దాడిలో వంశీ పాల్గొనలేదని చెబుతున్నారు. అయితే తన అనుచరులు ఉసిగొల్పి దాడులు చేయించారనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. వల్లభనేని వంశీ అండ చూసుకునే వైసీపీ శ్రేణులు రెచ్చిపోయాయని అంటున్నారు. మే వరకు వైసీపీ అధికారంలో ఉండటంతో వంశీపైనా, ఆయన మనుషులపైనా ఈగ కూడా వాలలేదు. నిందితులంతా స్వేచ్ఛగా తిరిగారు. ఈ క్రమంలో జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిందితులపైన దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు.

## ఏపీలో కొత్త సంప్రదాయం

ఇటీవల కాలంలో మామూలైంది. ఇలాంటి వేళ.. అందుకు భిన్నమైన తీరును ప్రదర్శించారు ఏపీ మంత్రి నారా లోకేశ్. పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహం గురించి సమాచారం తెలుసుకున్నంతనే ఓపెన్ గా సారీ చెప్పేసిన ఆయన తీరు ఆసక్తికరంగా మారింది. ఇది మార్పునకు చిహ్నమని.. ఇలాంటివి ఏపీ రాజకీయాల్లో అవసరమన్న మాట వినిపిస్తోంది. ముఖ్యమంత్రి.. మంత్రులు ఎవరైనా జిల్లాల పర్యటనలకు వెళితే.. వారి పర్యటన సందర్భంగా నిరసన చేపట్టే వారిని ముందస్తుగా అరెస్టు చేయటం ఇటీవల కాలంలో మామూలైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. అయితే.. తాజాగా అలాంటి సీన్ ఏపీలో చోటు చేసుకుంది. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత ఈ తరహా చర్యల్ని ఆపేయాలంటూ చెప్పారు. అయినప్పటికీ కొందరు పోలీసులు అత్యుత్సాహంతో వ్యవహరిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారు. తాజాగా చంద్రబాబు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మడకశిర పర్యటనకువెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి పోలీసులు స్థానిక కమ్యునిస్టు నేతల్ని.. ప్రజాసంఘాల వారిని అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని అందుకున్న మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. అధికారుల తీరును తప్పుపట్టారు. అరెస్టు చేసిన నేతల్ని వెంటనే విడిచిపెట్టాలని ఆదేశించారు. అంతేకాదు.. సోషల్ మీడియాలో తన ఎక్స్ ఖాతాలో తమను మన్నించాలంటూ కామ్రేడ్ నుకోరుతూ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ తీరు గురించి స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. "సీఎం చంద్రబాబు గారి మడకశిర నియోజకవర్గం పర్యటన సందర్భంగా ఆ ప్రాంత సిపిఎం నేతలను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన పట్ల మన్నించాల్సిందిగా కోరుతున్నాం. గృహనిర్బంధాలు, ముందస్తు అరెస్టులకు మా కూటమి ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకం. గత ఐదేళ్ల పరదాల ప్రభుత్వం పోయినా ఇంకా కొంత మంది పోలీసుల తీరు మారలేదు. ఇటువంటి అప్రజాస్వామిక అరెస్టులను పునరావృతం కానివ్వం. ప్రభుత్వాన్ని ప్రజాపక్షమై ప్రశ్నించే హక్కు, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కులను కాపాడతాం. ఇకపై ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ ముఖ్య అధికారులను కోరుతున్నాను" అంటూ తమ ప్రభుత్వం అనుసరించే విధానాల్ని ట్వీట్ రూపంలో తెలియజేయటమే కాదు.. కామ్రెడ్లను క్షమాపణలు కోరటం ద్వారా కొత్త సంప్రదాయానికి తెర తీశారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఆ పార్టీ నుంచే ?

మారింది. మాదిగల అణగారిన కులాల ఆత్మగౌరవం, సమన్యాయం వంటి నినాదాలు చేసుకుని ఈ ఉద్యమం బలంగా వేళ్లూనుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుంచి రిజర్వేషన్ల ఫలాలు ఎక్కువగా మాలలకే అందుతున్నాయని మాదిగలతో పాటు ఉప కులాలు అణగారిపోతున్నారని ఎంఆర్పీఎస్ బలంగా వాదించి సామాజిక ఉద్యమ పరంగా సక్సెస్ అయింది. ఉమ్మడి ఏపీలో చూసుకుంటే జనాభా పరంగా మాదిగలు డెబ్బై శాతం ఉన్న మాదిగలు ఇతర ఉప కులాలకు రిజర్వేషన్లు ఫలాలు కేవలం పది శాతం దక్కితే 30 శాతం ఉన్న మాలలకు 90 శాతం దక్కుతున్నాయని మాదిగల ఆందోళనకు మంద క్రిష్ణ అద్దం పట్టారు. బీసీలలో ఏబీసీడీ ప్రాతిపదికన ఎస్సీలలో సైతం వర్గీకరణ ఎందుకు చేసి అన్ని ఉప కులాలకూ న్యాయం చేయరాదో చెప్పాలని ఎమ్మార్పీస్ డిమాండ్ చేస్తూ వచ్చింది. బీసీలకు వర్గీకరణ ఉన్నా వారంతా ఐక్యంగానే ఉన్నారని ఎస్సీలలో వర్గీకరణ జరిగితే వారు ఎందుకు చీలిపోతారు అంటూ మాదిగలు ప్రశ్నించడం ఆరంభించారు. మంద క్రిష్ణ చేసిన ఉద్యమం వల్ల మాదిగలతో పాటు మరిన్ని ఉప కులాలకు కూడా బాగుపడే అవకాశం వచ్చింది అని అంటున్నారు. ఎస్సీలలో మాదిగల కంటే వెనుకబడిన వారు కూడా ఉన్నారు. రెల్లి, పైడి, పాకితో పాటు చాలా ఉపకులాలు ఉన్నాయి. వీరంతా ఈ దేశంలో గడచిన ఏడున్నర దశాబ్దాలుగా రిజర్వేషన్ ఫలాలు ఏ మాత్రం పొంద లేదని అంటున్నారు. అందువల్ల ఈ వర్గీకరణ దాని వల్ల వచ్చే ఫలాలను రిజర్వేషన్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఆయా ఉప కులాలకు కూడా ఇవ్వాలని అంటున్నారు. మొత్తానికి మంద క్రిష్ణ ఉద్యమానికి మొదట రాజకీయంగా అండదండలు ఇచ్చింది ఆనాటి ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు. ఆయన వర్గీకరణ చేశారు. ఆ తరువాత అది న్యాయ సమీక్షకు నిలబడలేదు. అయితే నిరంతరం పోరాటాల ఫలితంగా మంద క్రిష్ణ ఇపుడు విజయం సాధించారు. తెలంగాణాలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోడీతో వేదిక పంచుకుని తమ ఉద్యమ గొంతుని వినిపించారు ఎస్సీల వర్గీకరణకు బీజేపీ కూడా పూర్తి మద్దతు ఇచ్చింది. ఆ తరువాత సుప్రీం కోర్టులో ఈ కేసు విచారణ జరిగి అనుకూలంగా తీర్పు వచ్చింది. దాంతో ఇపుడు మంద క్రిష్ణ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి తన ధన్యవాదాలు చెబుతున్నారు. ఇక తెలంగాణాలో చూస్తే మాదిగల సంఖ్య ఎక్కువ. బీజేపీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో అధికారంలోకి రావాలని అనుకుంటోంది. దాంతో మంద క్రిష్ణ మాదిగను బీజేపీలోకి చేర్చుకోవాలని చూస్తోంది. ఆయన కూడా సామాజిక ఉద్యమ అవతారం నుంచి రాజకీయాల్లోకి రావాలని చూస్తున్నారు. నిజానికి ఆయన గతంలో మహాజన సోషలిస్ట్ పార్టీని స్థాపించారు కానీ అది పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదు. ఇపుడు మాదిగల విషయంలో కేంద్రం అండగా ఉండడంతో ఆ వైపుగా మంద క్రిష్ణ చూస్తున్నారు అని అంటున్నారు. బీజేపీ కూడా రాజకీయంగా సామాజికంగా బలపడాలని తెలంగాణాలో చూస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో మంద క్రిష్ణ తొందరలోనే బీజేపీ తీర్థం పుచ్చుకుంటారు అని అంటున్నారు.

## తమ్ముళ్లు జనసైనికుల్లో అంతర్మథనం

అలాంటి అర్థం వచ్చేలా పలుమార్లు హెచ్చరికలు చేశారు చంద్రబాబు ఆయన కుమారుడు లోకేశ్ లు. అయితే.. అధికారం చేతికి వచ్చిన తర్వాత మాత్రం వారి మాటలు మారాయి. కక్షసాధింపు చర్యలు ఉండవని.. ఏం చేసినా అన్నీ పద్దతి ప్రకారమే చేస్తామని.. రాష్ట్ర అభివృద్ధి మాత్రమే తమకు ముఖ్యం తప్పించి.. ప్రతీకార చర్యలు ఉండవని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. కూటమిలో కీలకమైన చంద్రబాబు.. పవన్ కల్యాణ్ మాటలు అటు తెలుగుదేశం పార్టీ శ్రేణులకే కాదు జనసేన శ్రేణులు సైతం నచ్చట్లేదు. విపక్షంలో ఉన్నప్పుడు దాడుల్ని ఎదుర్కొన్నది.. ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు కనీసం హెచ్చరించే అవకాశం లేదన్నట్లుగా మాట్లాటడంలో అర్థం లేదంటున్నారు. దీంతో.. ప్రభుత్వం కొలువు తీరిన నెలన్నరకే పార్టీ శ్రేణులు తీవ్ర అసంత్రప్తితో ఉన్నాయి. ఈ వాతావరణాన్ని గుర్తించిన పవన్ కల్యాణ్.. తాను అనుకున్నదే జరగాలని.. తాను చెప్పిన దానికి భిన్నంగా ఎవరైనా.. ఏదైనా చేస్తే.. వారు ఎలాంటి వారైనా సరే వదులుకోవటానికి సిద్ధమని వ్యాఖ్యానించటం గమనార్హం. కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగా ప్రతీకార దాడులు.. అరెస్టులతో మోత మోగించే పని చేస్తే.. ఏపీ బ్రాండ్ ఇమేజ్ మరింత దెబ్బ తినటం ఖాయం. ఇప్పుడు కావాల్సింది దాడులు.. ప్రతీకారాలు కావు. అవసరమైన అభివ్రద్ధి. అదే సమయంలో పార్టీ శ్రేణుల స్థైర్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు భిన్నంగా ఉండే నిర్ణయాలను వారు హర్షించరు. విపక్షంలో ఉన్నప్పుడు ఇబ్బందులే. అధికారంలో ఉన్నప్పుడు ఆంక్షలే అయితే ఎలా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఏదో ఒక పేరుతో చేతులు కట్టేయటం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వారంటున్నారు. ఇలా చేయటం ద్వారానే.. తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో పోరాటతత్త్వం తగ్గిందన్న విమర్శ పెరుగుతోంది. ఏ రోజు కూడా తమ మాటకు విలువ లేకుడా చేస్తున్నారన్న అపవాదు పార్టీ మీద అంతకంతకూ పెరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు వద్దని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి సంగతి భవిష్యత్తులో చూస్తామన్న మాటలుదశాబ్దాల తరబడి చూస్తున్నామని.. మళ్లీ అదే రిపీట్ అవుతుందన్న వాదన బలంగా వినిపిస్తోంది. పార్టీ శ్రేణులకు అండగా ఉండే అలవాటు తెలుగుదేశం పార్టీకి లేదని.. నేతలు కూడా అంతేనని.. కష్టం వచ్చినప్పుడు కనిపించరని.. అవసరం వచ్చినప్పుడు మాత్రం ఆ మాటలు.. ఈ మాటలు చెబుతారన్న వేదనను వినిపిస్తున్నారు. అధికారం వచ్చినంతనే చెప్పే మాటలకు.. విపక్షంలో ఉన్నప్పుడు చెప్పే మాటలకు పొంతన ఉండదన్న అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు. మొత్తంగా.. చూస్తే.. అటు తమ్ముళ్లు.. ఇటు జనసైనికుల వేదనను పార్టీల అధినాయకత్వం పట్టించుకోవటం లేదన్న అభిప్రాయం వినిపిస్తున్నారు. వారి వాదనకు.. అభిప్రాయాలకు అంతో కొంత విలువ ఇవ్వకపోతే వారి స్థైర్యం సన్నగిల్లుతుందని.. అది పార్టీకి చేటు చేస్తుందన్న హెచ్చరిక వినిపిస్తోంది. మరేం జరుగుతుందో చూడాలి.

## బొత్సకు ఎమ్మెల్సీ జగన్ చాన్స్

పదవికి 2021 నవంబ 27న వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. మొత్తం లోకల్ బడీస్ లో వైసీపీకి బలం ఉండడం వైసీపీ అధికారంలో ఉండటంతో ఆనాడు టీడీపీ పోటీకి పెట్టలేదు. అదే ఏడాది డిసెంబర్ 8న వంశీ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. ఇక ఆయన 2023లో జనసేనలో చేరారు. దాంతో ఆయన మీద అనర్హత వేటు పడింది. అయితే వంశీ జనసేన నుంచి విశాఖ దక్షిణం ఎమ్మెల్యేగా గెలిచారు. ఇదిలా ఉంటే ఈ ఎమ్మెల్సీ పదవికి ఆగస్టు 30న పోలింగ్ జరగనుంది. ఫలితాలు సెప్టెంబర్ 3న వెల్లడవుతాయి. మొత్తం లోకల్ బాడీస్ ఓట్లు 830 ఉంటే ఇందులో వైసీపీకి 615 టీడీపీ కూటమికి 215 ఉన్నాయి. అయితే వైసీపీ నుంచి ఫిరాయింపులు జరుగుతున్న నేపథ్యంలో కూటమి ముందుకు దూసుకుని వస్తోంది. అంగబలం అర్థబలం కలిగిన వారు ఈ పదవికి పోటీ చేస్తే అధికార కూటమిని తట్టుకుని నిలబడతారు అని భావించి జగన్ బొత్సను ఎంపిక చేశారు అని అంటున్నారు. ఈ పదవి కోసం పోటీ చేసేందుకు మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, విశాఖ వైసీపీ అధ్యక్షుడు కోలా గురువులు రేసులో ఉన్నారు. అయితే జగన్ బొత్స పేరుని ప్రకటించడం విశేషం. బొత్స అయితేనే ఇపుడున్న పరిస్థితులల్లో కూటమిని దూకుడుని తట్టుకుని నిలబడతారు అని జగన్ భావించడం వల్లనే ఈ నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే విశాఖ జిల్లా రాజకీయాలలో విజయంగరం నుంచి వచ్చిన వారికి అవకాశాలు ఇవ్వడం మీద వైసీపీలో చర్చ సాగుతోంది. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో కూడా విశాఖ ఎంపీ పదవిని విజయనగరం జిల్లాకు చెందిన బొత్స ఝాన్సీకి ఇచ్చారు. ఇపుడు బొత్సను ఎమ్మెల్సీ పదవికి అభ్యర్థిగా ఖరారు చేశారు. దాంతో విశాఖ వైసీపీ నాయకులు అసంతృప్తి చెందుతున్నట్లుగా చెబుతున్నారు. విశాఖ జిల్లాలో నేతలు లేనట్లుగా పక్క జిల్లాకు చెందిన వారికి చాన్స్ ఇవ్వడమేంటని అంటున్నారు. విజయనగరం జిల్లాలోనూ ఒక ఎమ్మెల్సీ పదవి స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అవుతోందని అంతగా బొత్స మీద గురి ఉంటే ఆ పదవికి ఆయనను పోటీకి పెట్టవచ్చు కదా అని కూడా అంటున్నారు.

## అక్కల మీద రేవంత్ కోపం

మళ్లించాడని చర్చ జోరుగా నడుస్తుంది. సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి, సీఎం రేవంత్ లు సన్నిహిత మిత్రులు. 2004 నుండి 2014 వరకు సబిత మంత్రిగా ఉన్నప్పుడు రేవంత్ 2006లో జడ్పీటీసీ, 2008లో ఎమ్మెల్సీ, 2009లో ఎమ్మెల్యేగా టీడీపీ తరపున ఎన్నికయ్యాడు. అయినా వీరందరి మధ్య బలమైన సంబంధాలు ఉండేవి. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో 2017 లో రేవంత్ కాంగ్రెస్ లో చేరాడు. 2018 ఎన్నికల్లో కొడంగల్ నుండి ఎమ్మెల్యేగా రేవంత్ ఓడిపోగా, మహేశ్వరం నుండి సబితా ఇంద్రారెడ్డి గెలిచారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో రేవంత్ మల్కాజ్ గిరి ఎంపీగా పోటీ చేసి గెలవగా, చేవెళ్ల ఎంపీ టికెట్ సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి ఆశించాడు. కానీ రేవంత్ ప్రస్తుత చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అప్పట్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి తీసుకువచ్చి ఎంపీగా నిలబెట్టారు. దీంతో సబితా ఇంద్రారెడ్డి, రేవంత్ ల మధ్య విభేదాలు వచ్చాయి. ఆ తర్వాత సబిత బీఆర్ఎస్ లో చేరారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, రేవంత్ ముఖ్యమంత్రి కావడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీని దెబ్బకొట్టాలని ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టడం, పది ఎమ్మెల్యేలను చేర్చుకోవడం జరిగింది. అదే సమయంలో బీఆర్ఎస్ లో ఉన్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను రేవంత్ కాంగ్రెస్ లోకి ఆహ్వానించినట్లుగా సమాచారం. కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిన సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా అవకాశం ఇచ్చారు. సునీతా లక్ష్మారెడ్డికి మహిళా కమీషన్ ఛైర్మన్ గా అవకాశం ఇచ్చారు. ఇటీవల ఎన్నికల్లో నర్సాపూర్ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ నేపథ్యంలో వీరిద్దరినీ పార్టీలో చేరాలని రేవంత్ ఆహ్వానించి ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కూడా తీసుకున్నారట.

## ఎడిటర్ వాయిస్

# దురాగత ఇజ్రాయిల్


ఇజ్రాయిల్ ఏకపక్ష దాడుల కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తత, యుద్ధజ్వాల సమీపకాలంలో చల్లారే పరిస్థితి హరించుకుపోయింది. దశాబ్దాలు తరబడి పశ్చిమాసి యాలో కొనసాగుతున్న అశాంతికి, అలజడికి అమెరికా ఆజ్యం పోస్తుంటే- దాని పనుపున ఇజ్రాయిల్ రెచ్చిపోతోంది. ఇరాన్ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవానికి అతిథిగా వచ్చిన హనియేని అదే దేశంలో, అతడి సొంత నివాసం మీదనే దాడి చేసి, హత్య చేయడం ద్వారా ఆ దేశానికి కూడా సవాలు విసిరింది. వైమానిక దాడిలో మృతి చెందిన హనియే హమాస్‌లో కీలకమైన నేత. ఆ సంస్థలో షేక్ అహ్మద్ యాసిన్, అబ్దుల్ అజీజ్ రంతీసి తరువాత శక్తివంతమైన నాయకుడు. 2004 మార్చిలో ఇజ్రాయిల్ క్షిపణి దాడి చేసి యాసిన్‌ని హతమార్చింది. ఆ తరువాత హమాస్ చీఫ్‌గా నియమితుడైన రంతీసిని కూడా ఇజ్రాయిల్ సైనికులు హత్య చేశారు. ఆ ఇద్దరి నిష్క్రమణతో స్తబ్దత నెలకొన్న హమాస్‌లో హనియే కొత్త జవజీవాలు నింపాడు. కొన్ని ప్రాంతాలకు, సాయుధ కార్యకలా పాలకు పరిమితమై ఉన్న సంస్థని ప్రజల్లోకి విస్తరించాడు. తమ జీవన హక్కులను హరిస్తున్న ఇజ్రాయిల్‌పై యువత తిరగబడాలని, తలెత్తుకొని జీవించాలని ఉత్తేజకరమైన ప్రసంగాలు చేసి, వేలాదిమందిని హమాస్‌లో భాగస్వాములను చేశాడు. 2005లో ఇజ్రాయిల్ గాజా నుంచి వైదొలిగేలా సాగిన పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. తరువాత జరిగిన ఎన్నికల్లో పాల్గొన్న హమాస్ ప్రజల ఆదరణతో వెస్ట్‌బ్యాంకు, గాజా ప్రాంతాల్లో అధికారంలోకి వచ్చింది. అప్పటికే అధికారంలో భాగం పంచుకుంటూ ఉన్న పాలస్తీనా అథారిటీ (పిఎ)కి, హమాస్‌కి మధ్యా ఘర్షణలు చోటు చేసుకున్న నేపథ్యంలో- హనియే వంటి నాయకులు ఇతర దేశాల్లో తలదాచుకోవాల్సి వచ్చింది. ఏళ్ల తరబడి జైళ్లలో బంధించిన పాలస్తీనా పౌరులను విడుదల చేయాలి, జీవన హక్కును హరించే చర్యలను విడనాడాలి వంటి డిమాండ్లతో 2023 అక్టోబరు 7వ తేదీన హమాస్ %% ఇజ్రాయిల్‌పై మెరుపు దాడులు చేసింది. దాంతో, హమాస్‌ని అంతం చేయటమే తమ లక్ష్యమని ప్రకటించిన ఇజ్రాయిల్ %% భారీ దాడులకు తెగించింది. తొలిరోజు నుంచే నేరుగా పాలస్తీనా ప్రజలపై విచక్షణా రహితంగా బాంబులు, క్షిపణులు ప్రయోగించి, వేలాదిమందిని బలి తీసుకోవడం మొదలు పెట్టింది. జులై 17 నాటికి 39,415 మంది పాలస్తీయన్లను హత్య చేసింది. అందులో 52 శాతం మంది యుద్ధంతో ఎలాంటి సంబంధమూ లేని పిల్లలూ, మహిళలూ కావడం విషాదం! ఈ యుద్ధానికి స్వస్తి చెప్పి, చర్చలు జరపాలని ఐక్యరాజ్య సమితితో సహా ప్రపంచ దేశాలన్నీ సూచిస్తున్నా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు చెవికెక్కడం లేదు. పాలస్తీనాలో ప్రశాంతత, రాజకీయ స్థిరత్వం నెలకొనేలా ఉమ్మడి లక్ష్యం ఉన్న 14 సంస్థలూ, పార్టీలను ఏకం చేసేందుకు ఇటీవల చైనా మధ్యవర్తిత్వంతో జరిగిన ప్రయత్నం విజయవంతం అయింది. అమెరికా, ఇజ్రాయిల్‌లకు ఈ పరిణామం నచ్చని నేపథ్యంలోనే అధినేతల హత్యలు జరిగాయి. హనియే హత్యను ఐరాస భద్రతామండలి ఖండించింది. తమ భూభాగం మీద జరిగిన హత్యకు అమెరికా, ఇజ్రాయిల్ బాధ్యత వహించాలని ఇరాన్ హెచ్చరించింది. చైనా, రష్యా, అల్జీరియా, లెబనాన్ తదితర దేశాలు ఈ హత్యను నిర్ద్వంద్వంగా ఖండించాయి. భారత ప్రభుత్వం ఇంతవరకూ స్పందించకపోవడం విచారకరం. హమాస్‌కి ఇరాన్ మద్దతు ఇవ్వడం వల్లే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందంటూ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ తమ వైఖరిని బయట పెట్టుకున్నాయి. ఈ దేశాల ప్రత్యక్ష, పరోక్ష మద్దతుతోనే ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని, దురాక్రమణ పర్వాన్ని కొనసాగిస్తుందన్నది స్పష్టం. ప్రపంచశాంతిని కాంక్షిస్తున్న దేశాలూ, సంస్థలూ తక్షణం అవసరమైన కార్యాచరణకు దిగి, ఇజ్రాయిల్ నరమేధానికి స్వస్తి చెప్పించాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# సామాన్యుడే 'పద్మ'వ్యూహాన్ని ఛేదిస్తాడు!

బడ్జెట్ మీద లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జులై 29న చేసిన ఉపన్యాసం చాలా ఆవేశంగా, ఆర్ద్రంగా అర్థవంతంగా ప్రజల పక్షాన సాగింది. ఆరెస్సెస్, బిజెపిలకు వారి స్థాయి ఏమిటో చూపించింది. ప్రతిపక్షాలనన్నింటినీ ఏకం చేసి, 'ఇండియా' వేదిక నాయకుడిగా మాట్లాడిన తీరు, మరీ ముఖ్యంగా అధికార బిజెపి వారికి అర్థమయ్యేట్లు పురాణ ఘట్టాలను ఉదహరించి చేసిన ఆ ఉపన్యాసం తెలుగులో సంక్షిప్తంగా. స్పీకర్ సర్! నా ఉపన్యాసాలలో నేను తరచూ చెపుతూనే ఉన్నాను. ప్రస్తుత మన భారతదేశంలో భయపూరితమైన వాతావరణం ఉంది. అధికార పక్షంలో ఉన్న నా స్నేహితులు నవ్వుతున్నారు. కానీ, వాళ్ళు కూడా భయపడుతున్నారు. నాకు తెలుసు బిజెపిలో కేవలం ఒకే ఒక్క వ్యక్తి ప్రధాని కావడానికి కలలు కనొచ్చు. ఒకవేళ రక్షణ మంత్రి ప్రధాని కావాలనుకుంటే అక్కడ ఒక పెద్ద సమస్య ఉంది. అక్కడ కూడా భయం ఉంది. అదే భయాన్ని వారు దేశవ్యాప్తం చేశారు. అందుకే నన్ను నేను ఒక ప్రశ్న వేసుకుంటున్నాను.



బిజెపి వారు దేశంలో భయాన్ని ఎందుకింత లోతుగా వ్యాప్తి చేశారూ? అని! స్పీకర్ సర్! చక్రవ్యూహంలో భయం ఉంది. హింస ఉంది. అలాంటి చక్రవ్యూహంలో అభిమన్యుణ్ణి ట్రాప్ చేసి, ఒక ఆరుగురు చుట్టు ముట్టి, నిర్దాక్షిణ్యంగా చంపేశారు. నేను ఈ చక్రవ్యూహం గురించి కొంత పరిశోధన చేసి, తెలుసుకున్నదేమంటే చక్రవ్యూహానికి మరొక పేరుందని, దాన్నే పద్మవ్యూహమంటారని !! అంటే ఆ వ్యూహం కమలం పువ్వు ఆకారంలో ఉంటుందట. లోటస్ ఫార్మేషన్-21వ శతాబ్దంలో కూడా ఒక కొత్త చక్రవ్యూహం- 'పద్మ'వ్యూహం తయారయ్యింది. అది కూడా కమలం పువ్వు ఆకారం లోనే ఉంటుంది. ఆ కమలం పువ్వు గుర్తునే మన దేశ ప్రధాని తన ఛాతీ మీద పెట్టుకుని తిరుగుతుంటాడు. ఆనాడు అభిమన్యుణ్ణి బంధించి, హింసించిన విధంగానే, ఈనాడు ఈ 'పద్మ' వ్యూహం కూడా ఈ దేశాన్ని బంధించింది. దేశంలోని రైతుల్ని, యువతీ యువకుల్ని, తల్లుల్ని, అక్కా చెల్లెళ్లను, చిన్న వ్యాపారస్థుల్ని, మధ్యతరగతి వ్యాపారస్థుల్ని బంధించింది. స్పీకర్ సర్ ఆనాడు మూకుమ్మడిగా అభిమన్యుణ్ణి చంపిన ఆరుగురు ఎవరంటే- ద్రోణాచార్య, కర్ణుడు, కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామ, శకుని. ఈనాటి చక్రవ్యూహంలో కూడా ఆరుగురు ఉన్నారు. వారెవరంటే నరేంద్ర మోడీ జీ, అమిత్‌షా జీ, మోహన్ భగవత్ జీ, అజిత్ దోవల్ జీ, అదానీ జీ, అంబానీ జీ. ఈ 'పద్మ'వ్యూహపు ఉద్దేశమేమంటే-దేశ ఆర్థిక శక్తిని తమ ఆధీనంలో ఉంచుకోవడం. అదీ కేవలం ఇద్దరి దగ్గరే ఉండాలనుకోవడం. సరే ఇక ఇప్పుడైనా, ఈ బడ్జెట్‌లో గతంలో చేసిన తప్పిదాలు సవరించుకుంటారేమోనని అనుకున్నాం. కానీ అలా జరగలేదు. రైతులకు, యువతులకు ఈ బడ్జెట్ కొంత సహాయకారిగా ఉంటుందని భావించాం. కానీ, అలా జరుగలేదు. చిన్న, మధ్య తరగతి వ్యాపారస్థులకు మేలు జరగలేదు. వీరందరి జీవితాల్ని ఈ బడ్జెట్ ధ్వంసం చేసింది. ఇదంతా 'పద్మ'వ్యూహంలో భాగం. నోట్‌బందీ, జిఎస్టీ, టాక్స్ టెర్రరిజం ఆపడానికి ఈ బడ్జెట్‌లో ఏ వెసులుబాటూ లేదు. ఒక వైపు మీ పద్మవ్యూహం నిరుద్యోగాన్ని పెంచుతోంది. మరో వైపు మీ పద్మవ్యూహం పేపర్లు లీక్ చేస్తోంది. ఈ దేశపు యువత ఏమైపోవాలని అనుకుంటున్నారు. గత పదేళ్ళ మీ పాలనలో దేశంలో డెబ్బయి సార్లు పరిక్ష పేపర్లు లీక్ అయ్యాయి. యువతీ యువకులకు పేపర్‌లీక్ చాలా పెద్ద సమస్య దాన్ని ఎదుర్కోవడానికి, దాన్ని సరిచేయడానికి యువతకు న్యాయం చేయడానికి ఈ బడ్జెట్‌లో ఒక్కటంటే ఒక్క మాట కూడా లేదు. మరో విశేషమేమంటే మిమ్మల్ని మీరు దేశభక్తులని ప్రకటించుకుం టారు. కానీ, దేశ రక్షణ బాధ్యతను నిర్వహిస్తున్న అగ్నివీర్ జవాన్ల గురించి మీరు ఆలోచించరు. వారికి పెన్షన్ ఇవ్వడానికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించరు. ఆ రకంగా మీరు మన సైనికుల్ని. 'అగ్నివీర్' అనే పద్మవ్యూహంలో ఇరికించారు. అన్నదాతలైన రైతుల్ని నల్ల చట్టాల చక్రవ్యూహంలో బంధించారు. మీ పద్మవ్యూహం లోంచి బయట పడడానికి వారు ఒకే ఒక్క విషయం అడిగారు. లీగల్ గ్యారెంటీడ్ ఎం.ఎస్.పి. కావాలని డిమాండ్ చేశారు. దానిమీద మాట్లాడకపోగా, వారి రోడ్డు మూసేశారు. సరే, ఈ బడ్జెట్‌లో రైతులు అడిగిన ఒక్క కోర్కెను దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు చేసి ఉంటే%%వారు మీ పద్మవ్యూహం లోంచి కొంత వరకు బయట పడేవారు. కానీ, అది జరగలేదు. అవకాశం దొరికితే చాలు మీరు చక్రవ్యూహాలు ఏర్పాటు చేస్తారు. మేం మీ చక్రవ్యూహాన్ని, పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టే పనిలో ఉన్నాం. భారతదేశంలో ప్రజలెవరూ కలలు కనగూడదని మీరు భావిస్తారు. కేవలం ఎ 1, ఎ 2 (అదానీ, అంబానీ) మాత్రమే కలలు కనడానికి అర్హులు అని మీరనుకుంటారు. ఆ ఇద్దరే దేశంలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంట్రోల్ చేస్తారు. వారి దగ్గరే టెలికామ్ సిస్టమ్ ఉంది. ఎయిర్ పోర్టులున్నాయి. ఇప్పుడిక రైల్వేలను ఆక్రమించాలనే ప్రయత్నంలో ఉన్నారు. సంపదకు సంబంధించిన ఏకఛత్రాధిపత్యం వీరి దగ్గరే ఉంది. స్పీకర్ సర్! దేశంలో మరొక ముఖ్యమైన సమస్య ఉంది. దానిమీద ఈ బడ్జెట్ దృష్టి పెట్టలేదు. ఈ దేశంలో దళితుల, ఆదివాసీల, మైనార్టీల, వెనకబడిన వర్గాల సంఖ్య అధికం. సుమారు 90-95 శాతం. ప్రజలు వారే, అయితే వారికి ఎందులోనే స్థానం దొరకదు. పెద్దపెద్ద వ్యాపారాల్లోగానీ, ప్రభుత్వ యంత్రాంగంలో గానీ, ముఖ్యమైన చోట్ల ఎక్కడా వారికి తగిన స్థానం దొరకదు. అందుకే దేశంలోని 95 శాతం ప్రజలు 'జనగణన' కోరుతున్నారు. అప్పుడు గానీ, ప్రతి దాంట్లో వారివారి భాగస్వామ్యం ఎంత అనేది బయటపడదు. ఈ సారి బడ్జెట్ తయారు చేసిన వారిలో 20 మంది అధికారులున్నారని తెలిసింది. అందులో ఒకరు మైనార్టీ మరొకరు ఒబిసి, అంటే 95 శాతం ప్రజలకు ప్రతినిధులు ఇద్దరయితే 5 శాతానికి 18 మంది ఉన్నారు. ఉన్న ఆ ఇద్దరిని కూడా ఇక్కడ ఫోటోలోకి రాకుండా అడ్డుకుని, వెనక్కి నెట్టేశారు (పార్లమెంట్‌లో ఈ ఫొటో చూపించారు). ఎందుకీ వివక్ష అని మేమడుగుతున్నాం. మీ పద్మవ్యూహాల్ని బద్దలు కొట్టడానికే మేం బయలుదేరాం! మేం అదే పనిలో ఉన్నాం!! స్పీకర్ సర్. మీ కుటిల పద్మవ్యూహాల్ని ఛేదించుకుని ఈ దేశ ప్రజలు తప్పక బయట పడతారు.

## కిడ్స్ వాయిస్

# బాబోయ్.. సిలబస్ భారం



ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టులు భారంగా ఉన్నాయని విద్యార్థులు వాపోతున్నారు. సోషల్‌కు నాలుగు పాఠ్య పుస్తకాలు, ఇంగ్లీష్‌కు మూడు పుస్తకాలు ఉన్నాయి. గతంలో ఇంగ్లీష్‌కు ఒకే పాఠ్య పుస్తకం ఉండేది. ఇప్పుడు టెక్స్ట్‌బుక్‌కు అదనంగా ఉప వాచకం, వర్క్ బుక్ కూడా వచ్చి చేరాయి. ఉపాధ్యాయులు తమకున్న పని దినాల్లో సిలబస్ పూర్తి చేయడం, రివిజన్ చేయడం సాధ్యమయ్యే పని కాదు. పబ్లిక్ పరీక్షల దృష్ట్యా గతంలో డిసెంబర్ లేదా జనవరి మొదటి వారం కల్లా సిలబస్ పూర్తి చేయమని విద్యా శాఖాధికారులు మౌఖిక ఆదేశాలు ఇచ్చేవారు. అప్పట్లో సిలబస్ కొంత తక్కువగా ఉండటం వల్ల ఉపాధ్యాయ సిబ్బంది త్వరగా సిలబస్ పూర్తి చేసేవారు. రివిజన్ చేయించేవారు. ప్రస్తుత పరిస్థితులలో ఇది సాధ్యం కాకపోవచ్చు. కాబట్టి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని సిలబస్‌ను తగ్గించాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

# చదువుల కోసం 108 దేశాల్లో మన పిల్లలు


విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే మన పిల్లల సంఖ్య అంతకంతకూ ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. ఏడాదికి ఏడాదికి పెరిగే సంఖ్య ఒక్కటే కాదు.. ఉన్నత విద్య కోసం వెళు తున్న దేశాల సంఖ్య గురించి తెలిస్తే సర్ ప్రైజ్ కావాల్సిందే. సాధారణంగా ఉన్నత విద్య అన్నంతనే అమెరికా.. యూకే.. అస్ట్రేలియా.. న్యూజలాండ్.. కెనడా.. సింగపూర్.. చైనా.. జర్మనీతోపాటు మరికొన్ని యూరోపియన్ దేశాలతో పాటు.. ఆసియాలోని పలు దేశాలకు వెళతారని భావిస్తాం. కానీ.. కేంద్రం తాజాగా వెల్లడించిన నివేదికను చూస్తే అవాక్కు అవ్వాల్సిందే. కారణం.. మన పిల్లలు ప్రపంచంలోని 108 దేశాలకు ఉన్నత విద్య కోసం వెళుతున్నట్లుగా తేలింది. తాజాగా ఉన్నత చదవుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వం సేకరిస్తుందా? అని రాజ్యసభలో ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ అందరూ ఆశ్చర్యపోయేలా వివరాల్ని లికిత పూర్వకంగా వెల్లడించారు. 2024 వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారత విద్యార్థులు ప్రపంచంలోని 108 దేశాల్లో 13 లక్షల మంది (కచ్చితంగా చెప్పాలంటే 13,35,878 మంది చదువుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు అక్కడున్న భారత రాయబార కార్యాలయంలో లేదంటే గ్లోబల్ రిష్తా పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తుందని పేర్కొన్నారు. తొలిసారి విదేశాల్లో అడుగు



పెట్టే విద్యార్థుల కోసం స్వాగత కార్యక్రమాలను నిర్వహించి.. ఆయా దేశాల్లో ఎదురయ్యే భద్రతాపరమైన సమస్యల గురించి సమాచారం ఇస్తున్నట్లుగా పేర్కొన్నారు. 2019 నాటికి 9.07 లక్షల మంది ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లగా.. 2023 నాటికి ఈ సంఖ్య 13,18,955కు పెరిగినట్లుగా చెప్పారు. ఈ ఏడాది విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారిలో అత్యధికంగా కెనడాలో ఉన్నట్లుగా పేర్కొన్నారు. ఒక్క కెనడాలోనే 4,27,000 మంది ఉన్నారని.. అమెరికాలో 3,37,000 మంది, చైనాలో 8,580 మంది ఉక్రెయిన్ లో 2510 మంది ఇజ్రాయెల్ లో 900 మంది ఉన్నారని.. పాకిస్థాన్ లో 14 మంది.. గ్రీసులో 8 మంది చదువుకుంటున్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా ప్రపంచంలోని అత్యధిక దేశాల్లో మన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించటం ఆసక్తికరంగా చెప్పక తప్పదు.

# వయసుకు తగ్గట్టు నిద్రపోవడం లేదా

## హెల్త్ వాయిస్



నిద్ర.. మన ఆరోగ్యానికి, మానసిక ఉత్తేజానికి ఎంతో ముఖ్యమైన విషయం. అయితే ఇది చాలామంది ఏదో రొటీన్ గా తీసుకుంటారు. కానీ మనం మన వయసుకు తగినట్టు నిద్రపోవాలి అన్న విషయం మీకు తెలుసా? నిజమండి.. మనం మన వయసుకు తగినట్టు.. నిద్ర పోకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు తప్పంటున్నారు నిపుణులు.

మనం శారీరకంగా, మానసికంగా హెల్తీగా ఉండాలి అంటే ప్రతిరోజు తృప్తిగా నిద్రపోవాలి. ప్రస్తుతం ఉన్న హడావిడి జీవనశైలి, ఒత్తిడి కారణంగా కొంతమంది రాత్రి నిద్రపోయే ముందు ఫోన్ ని ఒక వ్యాపకంగా మార్చుకుంటున్నారు. అలా ఫోన్ చూస్తూ నిద్రపోతాం అంటారే తప్ప.. ఫోన్ చూస్తున్నంత సేపు నిద్ర రాదు అన్న విషయాన్ని మర్చిపోతారు. ఏ అర్ధరాత్రి పడుకొని పొద్దున హడావిడిగా లేచి ఆఫీస్ కి రెడీ అయి బయలుదేరుతారు. ఇలా చేయడం వల్ల నిద్రపోయే సమయం తగ్గిపోయి శరీరంపై దుష్ప్రభావం పడుతుంది అని వైద్యులు సూచిస్తున్నారు తాజా అధ్యయనాల ప్రకారం పెద్దలు కనీసం రాత్రి ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు నిద్రపోవాలి. చాలా తక్కువ సేపు నిద్రపోయేవారికి త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయట. అంతేకాదు మానసిక ఒత్తిడి పెరగడంతో పాటు వీరికి తలనొప్పి, మైగ్రేన్ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. సుమారు సగం పైన ఆరోగ్య సమస్యలు సరిగ్గా నిద్రపోకపోవడం వల్లే తలెత్తుతాయి. కాబట్టి మనం తీసుకునే నిద్ర మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతో ముఖ్యం.

ఎవరు ఎన్ని గంటలు నిద్రపోవాలి?

మూడు నెలల లోపు పిల్లలు 14 నుంచి 17 గంటల వరకు నిద్రించాలి. నాలుగు నెలల నుంచి సంవత్సరంలోపు బిడ్డలు 12 నుంచి 16 గంటల వరకు నిద్రించాలి. మూడు సంవత్సరాల లోపు చిన్నారులు రోజుకు కనీసం 11 నుంచి 14 గంటల నిద్రపోవాలి. ఐదు సంవత్సరాల లోపు బిడ్డలు 10 నుంచి 13 గంటలు నిద్రించాలి. కాస్త ఎదిగే కొద్ది పిల్లల నిద్రించే సమయం తగ్గుతూ వస్తుంది. 12 సంవత్సరాల లోపు పిల్లలు రోజుకి కనీసం 9 నుంచి 11 గంటలు పడుకోవాలి. టీనేజర్స్ రోజుకి 9 నుంచి 10 గంటలు నిద్రించాలి. మధ్య వయస్సు వారు కచ్చితంగా ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు నిద్రపోయేలా చూసుకోవాలి. 60 సంవత్సరాలు దాటిన వారు కనీసం ఏడు గంటల పాటు నిద్రించాలి. ఈ టైం ని మనం కచ్చితంగా ఫాలో అవ్వాలి లేకపోతే ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతాయి. కాబట్టి మీరు ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రశాంతమైన నిద్రను అలవాటు చేసుకోవడం మర్చిపోకండి. సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చాక ఒత్తిడి తగ్గి మంచి నిద్ర పట్టడానికి కాస్త యోగ, వాకింగ్ లాంటివి చేయడం మర్చిపోకండి.

## భక్తి వాయిస్


# గణనాథుని ఇలా పూజిస్తే...ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యానికి లోటుండదు !

బుధవారం వినాయకుడిని పూజించే సంప్రదాయం ఉంది. ఈ రోజున గౌరీపుత్ర గజాననుడిని పూజించడం వల్ల ఇంట్లో సుఖసంతోషాలు, శ్రేయస్సు లభిస్తాయి. గణేష్ చతుర్థి పండుగ కూడా జరుగుతున్న సంగతి మనందరికీ తెలిసిందే. అటువంటి పరిస్థితిలో ఈరోజు వినాయకుడిని పూజించడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. అంతేకాకుండా, ఈ రోజున కొన్ని ప్రత్యేకమైన గణేశ పరిహారాలు చేయడం ద్వారా, మీరు జీవితంలో జరుగుతున్న అన్ని సమస్యల నుండి బయటపడతారు.

**ఈ మంత్రాన్ని జపించండి :** మీరు వ్యాపార సంబంధిత పనులలో లాభం పొందాలంటే, బుధవారం నాడు గణపతిని ఆచారాల ప్రకారం పూజించాలి. బుధవారం పూజ సమయంలో, కొన్ని అక్షతలను తీసుకొని శ్రీ గణేశుడికి మూడుసార్లు సమర్పించండి. ప్రతిసారీ శ్రీ గణేశుడికి అక్షత సమర్పించేటప్పుడు, గణేశుని ఈ మంత్రాన్ని జపించండి.

మంత్రం – 'శ్రీ గణేశాయ నమః'.

**పసుపు, నాణెం :** ప్రస్తుత రోజుల్లోనే కాకుండా భవిష్యత్తులో కూడా మీ ఆర్థిక పరిస్థితి దృఢంగా ఉండాలంటే బుధవారం నాడు ఐదు పసుపు ముక్కలను, ఒక రూపాయి నాణేన్ని తీసుకుని పసుపు గుడ్డలో కట్టండి. అప్పుడు ఆ వస్త్రాన్ని మీ ఇంటిలోని దేవతా గదిలో ఉంచి, మీ గురువును



లేదా మీ అధిష్టాన దేవతను ధ్యానిస్తూ నెయ్యి దీపాన్ని వెలిగించండి. దీపం స్వయంచాలకంగా ఆరిపోయినప్పుడు, ఆలయం నుండి పసుపు, ఒక రూపాయి నాణెం ఉన్న పసుపు వస్త్రాన్ని తీసుకొని మీ డబ్బు కంపార్ట్‌మెంట్‌లో ఉంచండి.

**కుంకుమ బొట్టు :** మీరు బుధవారం ఏదైనా ముఖ్యమైన పని లేదా వ్యాపార సంబంధిత విషయాలలో విజయం సాధించాలనుకుంటే, ఇంటి నుండి బయటకు వెళ్ళే ముందు, మీ నుదిటిపై కుంకుమ తిలకం ఉంచండి. కుంకుమ లేదంటే.. నుదుటిపై పసుపు తిలకం రాసుకోండి.

**కర్పూర దీపం :** మీ ప్రత్యేక కోరిక నెరవేరాలంటే బుధవారం నాడు మట్టి దీపంలో కర్పూరం ముక్కలను ఉంచి, మీ కోరికను తెలుపుతూ వెలిగించి, తర్వాత మరో దీపంతో దీపాన్ని కప్పి స్వామి ముందు ఉంచాలి. ఈ పరిష్కారం ఒక వ్యక్తి యొక్క అన్ని రకాల కోరికలను నెరవేరుస్తుందని నమ్ముతారు.

**ఇత్తడి పాత్ర :** మీ ఇల్లు శుభప్రదంగా ఉండాలంటే బుధవారం నాడు ఇత్తడి పాత్రను కొనుగోలు చేసి మీ ఇంటిలోని దేవుని గదిలో ఉంచండి. ఆ తరువాత, పాత్రను సక్రమంగా పూజించి, పూజ చేసిన తర్వాత, ఆ పాత్రను మీ వంటగదిలో ఉంచి దానిని ఉపయోగించండి.

**ఏనుగు విగ్రహం :** మీరు జీవితంలో అంతా శుభప్రదంగా ఉండాలని.. మీ ఇంట్లో ఆనందం ఉండాలని కోరుకుంటే, ఈ రోజు రెండు చిన్న ఏనుగు విగ్రహాలను తెచ్చి, వాటిని స్వచ్ఛమైన నీటితో కడిగి, ఇంట్లోని పూజా గదిలో ఉంచి..నూనె దీపం వెలిగించండి. దీని నుండి మీరు మీ జీవితంలో మంచి ఫలితాలను పొందడం ప్రారంభిస్తారు. ఎందుకంటే ఏనుగు వినాయకుని చిహ్నం.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/ ఆగస్టు/3/2024

www.viswam voice.com




### జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత టెట్‌ండీఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**హాజరైన శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, జగ్గంపేట, ప్రత్తిపాడు శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ**










**కాకినాడ జిల్లా జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :**

స్థానిక గోకవరం రోడ్‌లో గల కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్‌ండీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ షాగిల్, టెట్, డీఎస్సీ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేసిన శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ముఖ్యఅతిథిలుగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, పిఠాపురం, జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ లు మారిడ్డి శ్రీనివాస్, తుమ్మలపల్లి రమేష్ జగ్గంపేట నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సేవ నిరథితో మంచి కార్యక్రమం తీసుకున్నారని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టీచర్లుగా ఉద్యోగాలు సాధించాలని అన్నారు. యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా ప్రజా సేవా కార్యక్రమాలు చేయడంలో నెహ్రూ ముందుంటారని అందులో భాగంగా ఈరోజు ఇంత మంచి కార్యక్రమం తీసుకుని 432 మంది టీచర్లుగా ఉద్యోగాలు సాధించేందుకు వారికి ఉచిత కోచింగ్ ఇవ్వడమే వారికి అన్ని వారికి అన్ని వసతులు కల్పిస్తున్నారని అన్నారు. నెహ్రూ నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా నియోజవర్గ అభివృద్ధి కోసం అనేక కోరికలు కోరుతుంటారని వీటిని సాధించేందుకు నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. నెహ్రూ, నవీన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం నరేంద్ర పట్నం గ్రామంలో యనమల రామకృష్ణుడు చేతులు మీదుగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ప్రారంభించడం జరిగిందని అప్పటినుంచి స్కూల్స్ కి బెంచీలు బల్లలు ఫ్యాన్లు అనేక మౌలిక వసతులు మా కార్యకర్తల సహకారంతో కల్పిస్తున్నామని అదేవిధంగా నియోజకవర్గంలో ఎప్పటినుంచో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆశ్రమాన్ని కూడా త్వరలో నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.





ఇంత పెద్ద ఖర్చుతో కూడుకున్న ఈ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించాలని నాన్న నెహ్రూ ఆలోచన కార్యరూపం దాల్చి ఈరోజు ఎంతమందికి ఉచిత కోచింగ్ తో పాటు భోజనం వసతి కూడా కల్పించడం జరుగుతుందని నవీన్ అన్నారు. అక్షరా కాలేజ్ ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ ఆధ్వర్యంలో ఈ కోచింగ్ సెంటర్ ను ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కోచింగ్ ఇప్పించి గోదావరి ఇనిస్ట్యూట్ వారి ఫెకాలిటితో కోచింగ్ ఇప్పిస్తున్నామని ఈ 432 మంది కూడా టీచర్లుగా ఉద్యోగాలు సాధించాలని నా కోరిక అని జ్యోతుల నెహ్రూ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కోర్పు లక్షయదొర, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, సర్పంచ్ బచ్చల నాగరత్నం, అధిక సంఖ్యలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్‌కు సంబంధించి అలైన్మెంట్

## ప్రతిపాదనలు త్వరలోనే పూర్తి చేయాలి



**అమలాపురం కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :**

కోటిపల్లి- నరసాపురం రైల్వేలైన్‌కు సంబంధించి ఎలైన్మెంట్ పలు ప్రతిపాదనలు ఉన్నా యని వీటిపై రైల్వే ఓఎన్జిసి ,గెయిల్, ఆర్ అండ్ బి జల వనరుల శాఖ స్థానిక ప్రజానీకం ప్రజా ప్రతినిధులు జాతీయ రహదారుల అధికారులతో సంప్రదింపులు పూర్తి స్థాయిలో జరుపుతూ అందరికీ ఆమోదయోగ్యమైన ఒక ఎలైన్మెంట్ ప్రతిపాదనను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రవాణా, రహదారులు మరియు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ ఎలైన్మెంట్ ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తో సమీక్షించారు. మీ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ 57.21 కిలోమీటర్ల మేర రూ. 21. 20 కోట్లతో మంజూరు అయిందని దీనిలో 75 శాతం కేంద్రం వాటా గా మిగిలిన 25 శాతం రాష్ట్ర వాతా గా నిర్ణయించారని తెలి పారు. కోటిపల్లి - అమలాపురం రైల్వే లైన్ కు సంబంధించి పూర్తి స్థాయిలో ఇప్పటికే సేకరించిన భూములను ఒక నెల వ్యవధి లో రైల్వే శాఖకు అప్పగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఎలైన్మెంట్ ప్రతిపాదనలను అన్నింటిని క్రోడీకరించి అన్ని విధాలుగా ఆమోదకరమైన ఒక ఎలైన్మెంట్ను రెండు నెలల కాలంలో అక్టోబర్ మొదటివారం నాటికి రూపొందించి సమర్పించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి, ఆర్డీవో జీ కేశవర్ధన రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ చిన్నబాబు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### వరద ముంపు గ్రామాలలో పంటలను నష్టపరిహార

## అంచనాలను త్వరితగతిన పూర్తి చేయండి



**అమలాపురం కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :**

గోదావరి వరదల మూలంగా నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన పంటల నష్ట పరిహారాల అంచనా గణనను ఈనెల నాలుగో తేదీ లోపు పూర్తి చేసి సోషల్ ఆడిట్ నిమిత్తం రైతు సేవా కేంద్రాలను ప్రదర్శించి గ్రీవెన్స్ లను రైతుల నుండి సేకరిస్తూ సమగ్ర మైన నివేదికను ఈనెల 10వ తేదీ నాటికి జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గోదావరి వరదలు అనంతరం ముంపు ప్రభావిత ఆవాసాలలో చేపట్టాల్సిన పారిశుద్ధ్యం, వైద్య సేవలు, సురక్షిత త్రాగునీరు సరఫరా, డ్రైనేజీలలో ఉన్న మురుగు నీరును అవుట్ ఫాల్స్ స్లూయిజ్ గేట్లు తెరిచి దిగువ కు విడుదల చేయడం, వ్యవసాయ ఉద్యాన పంట నష్టాల గణన అంంశాలపై మండల స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద పరిస్థితులను ఎదుర్కొన్న తర్వాత ప్రస్తుతం చివరి ప్రమాద హెచ్చరికను కూడా ఉపసంహరించు కోవడం జరిగిందని కావున ముంపు ప్రభావిత ఆవాసాలలో పారిశుద్ధ్య ప్రక్రియను సమగ్రంగా నిర్వహిస్తూ బురద చేరిన ప్రాంతాలలోని బురదను తొలగించి బ్లీచింగ్ చేస్తూ అంటూ ప్రబలకుండా క్రిమి కీటకాలు వ్యాప్తికి ఆస్కారం లేకుండా క్రిమిసం హారక ద్రావణాన్ని పిచికారి చేస్తూ సాయంత్రం వేళలో పాగింగ్ చేపడు తూ దోమల వ్యాప్తిని నివారించాలని సూచించారు.. గ్రామపంచాయతీ సిబ్బంది ఎంపీడీవోలు పారిశుధ్యం పై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముంపు బాధి తుల ఆరోగ్య భద్రతకై చర్యలు చేపట్టడంతో పాటుగా నీటి ద్వారా సంక్రమించే డయేరియా జ్వరాలు, తదితర వ్యాధుల పట్ల అప్రమ త్తంగా వ్యవహరిస్తూ సకాలంలో అవసరమైన ఔషధాలు అందించి అనారోగ్య పరిస్థితులను పూర్తిగా చక్కదిద్దాలని ఆదేశించారు. పాము కాటు నివారణ ఔషధాలను సాధారణ ఔషధాలను అందు బాటులో ఉండాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు.

### సామాజిక న్యాయమే

## టీడీపీ సిద్ధాంతం

**జిల్లా దండోరా తరపున చిరు సత్కారం**




**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :**

2004లో ఎస్సీ వర్గీకరణను తొలుత చేసింది చంద్రబాబే ఆనాడు చంద్రబాబు చేసిన చట్టాన్ని అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. జగన్ కులాలలో చిచ్చుపెట్టి మాదిగలను కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకున్నాడు.అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదు అని హేళన చేశాడు.నిన్న వెలువడిన సుప్రీంకోర్టు న్యాయ పరమైన తీర్పు ఇచ్చింది అందుకు గాను రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ని తూర్పుగోదావరి జిల్లా దండోరా తరపున చిరు సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ,కోస్తా జిల్లాల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్, మాజీ కార్పొరేటర్ యార్లగడ్డ శేఖర్, బోమ్మూరు జనసేన నాయ కులు యార్లగడ్డ సునీల్ కుమార్, అనంతరపు గోపి మాదిగ, దండోరా సీనియర్ నాయకులు బాదంపూడి చిట్టిరాజు మాదిగ, అనంతవరపు యేసురాజు,బూర మారేశ్ మాదిగ, అనంతరపు గాంధీ మాదిగ, బూర వెంకన్న మాదిగ, తవిటికీ వెంకట్ సునీల్, దిలీప్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

### శాఖాంబరిగా దర్శనం ఇచ్చిన

## సంత చెరువు వద్ద గల కనకదుర్గమ్మ



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ నగరం సంత చెరువు జ్యోతుల మార్కెట్ వద్ద ఉన్న కనక దుర్గమ్మ అమ్మవారు భక్తులకు శాకంబరిగా దర్శనం ఇచ్చారు, అమ్మవారిని కాకినాడ నగ రంలో భక్తులే కాకుండా చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని , అలాగే అమ్మవారి కి కూటమి కి చెందిన పలువురు టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు అమ్మవారి శాఖంబరి గా అలంకరణ చేసేందుకు భక్తుల నుంచి కూరగాయల, ఆకుకూరలు, పళ్లు, వగైరా సమకూర్చారని ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు, అమ్మవారిని దర్శించుకున్న వారిలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు పైడా కృష్ణ మోహన్, చెక్కా రమేష్, జొన్నాడ వెంకటరమణ, ఆలయ మాజీ చైర్మన్ జొన్నాడ చినబాబు, తదితరులు దర్శించుకున్నారు, ఆలయంలో ఏర్పాట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ తోట సుధీర్, దగ్గరుండి పర్యవేక్షించారు.

## వర్షపు నీరు నిలిచిపోకుండా చర్యలు

**డ్రైయిన్లు, కల్వర్టులను పరిశీలించిన కమిషనర్**




**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పారి శుధ్య నిర్వహణతో పాటు పలు జంక్షన్లలో డ్రైన్లను నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ శుక్రవారం ఉదయం పరిశీలిం చారు. ఉదయం ఐదున్నర గంటలకే ఆమె నగరంలోని భానుగుడి సెంటర్, టూటౌన్ ఫ్లైఓవర్ సెంటర్ మీదుగా ఆమె పర్యటిం చారు. అక్కడ పారిశుధ్య నిర్వహణ అమలు తీరును గమనించారు. డ్రెయిన్లు, కల్వర్టుల పనీతీరుపై ఎంహెచ్ఓ, శానిటరీ సూపర్‌వై జర్లను అడిగి తెలుసుకున్నారు. పలు చోట్ల రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడాన్ని గుర్తించారు. వర్షపు నీరు నిలిచిపోకుండా చూడాలని సూచించారు. టూటౌన్ సాయిబాబా గుడి వద్ద ఉన్న ప్రధాన కల్వర్టును పరిశీలించారు. అలాగే వ్యాపార సముదాయాల నుంచి చెత్త సేకరణ వంటి విషయాలపైనా కమిషర్ ఆరా తీశారు. ఎలా చేపడుతున్న విషయాన్నీ అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్ వైజర్ నాయుడు, శానిటర్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఆగస్టు1 నుంచి 8 వరకు తల్లిపాల వారోత్సవాలపై

## ప్రజలకు అవగాహన కల్పించాలి

**పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి పాలు ఇవ్వటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది డీఎంహెచ్వో డా. కె.వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

తల్లి, బిడ్డలు ఆరోగ్య సంరక్షణకు పుట్టిన బిడ్డకు తల్లిపాలు పాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.వెంకటేశ్వ రరావు పేర్కొన్నారు. ఆగస్టు 1వ తేది నుంచి 8వ తేదీ వరకు జిల్లాలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాల నిర్వహణ కార్యక్రమాలపై శుక్రవారం స్థానిక డిఎంహెచ్వో కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, వైద్యాధికారులు వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం తల్లి పాలు ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేసే పోస్టర్ ను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఈఎంహెచ్వో డా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియ జేసే విధంగా ఆగస్టు1 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాలు వారోత్సవాలు కార్యక్ర మంలో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఆదేశించారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి యొక్క పసుపు రంగు లోని చిక్కటి పాలు (ముర్రుపాలు) బిడ్డకు అమృతం లాంటివని, తల్లి పాలు సంపూర్ణ ఆహారమని, వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని, అలాగే వ్యాధి నిరోధక శక్తి కూడా వుందన్నారు.బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారంగా ఇవ్వాలని, 6 నెలలు దాటిన తరువాత తల్లి పాలతో బాటు అనుబంధ ఆహారం అవస రమన్నారు. తల్లిపాలు వలన శిశువుకు న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకర మైన వ్యాదుల నుండి రక్షణతో పాటు పిల్లల మేదస్సు ను మెరుగుపరచడంలో సహాయ పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగాదీనిపై గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో తల్లి పాల వారోత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తామని స్పష్టం చేశారు. శుక్రవారం యుపి హెచ్‌సి ఆవవాంబే కాలనీ, పి హెచ్ సి సమిశ్ర గూడెం, కానూరు , పెరవలి ను సంద ర్శించి తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం లలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో బాటు ప్రోగ్రాం అధికారులు డా.షమ్మి కుమార్, డా .హరిచంద్ర ప్రసాద్, డా.నిశాంత్, ఎంపి హెచ్ ఈఓ బాపిరాజు ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు పట్ల

# రెల్లి కులాల సంక్షేమ సంఘం హర్షం

**రిజర్వేషన్లు జనరల్ కేటగిరీలో అమలు చేయాలని డిమాండ్**

**బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రెల్లి కులాల సంఘం నాయకులు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ అంశం పై సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసను ఇచ్చిన తీర్పు పట్ల రెల్లి కులాల సంక్షేమ సంఘం హర్షం ప్రకటించింది. గురువారం రాజమండ్రి తాడి తోటలోని అంబేద్కర్ విగ్రహం నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వర్గీకరణకు అనుకూలంగా నినాదాలు చేశారు.రెల్లి కులాల సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షులు నీలాపు వెంకటేశ్వరరావు రెల్లి ,నగర ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పొట్లూరు వెంకటేష్ రెల్లి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 1996 నుంచి 1999 వరకు రెల్లి కులాలకు 1 శాతం అమలు జరిగాయి అని తెలిపారు. 2004 వరకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందాయని అన్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితం, ఎందరో మాదిగ వెల్లి యువకుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు.ఈ తీర్పు వల్ల ఎస్సీలలో ఉన్న అన్ని వర్గాలు భవిష్యత్తులో అభివృద్ధి చెందుతాయని వివరించారు. రిజర్వేషన్ ఫలాలు ప్రతి ఒక్కరూ అనుభవించాలంటే ఎస్సీలలో అన్ని కులాల వారు తమ పిల్లలను బాగా చదివించి అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. రెల్లి కులంలో ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువు కోసం పెల్లి కులాల సంక్షేమ సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణలో ఎస్సీలకు 15% రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని రెల్లి కులాల వారికి రోస్టర్ పద్ధతి ప్రకారం1 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ అదే కూడా మహిళలకు కేటాయించడం దురదృష్టకరమని అన్నారు. ఈ రిజర్వేషన్లు జనరల్ కేటగిరీలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు గత 30 సంవత్సరాలుగా ఉద్యమించిన మందకృష్ణ మాదిగ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెల్లి కులాలను ఏ కేటగిరిలో ఉంచి రిజర్వేషన్ శాతం పెంచాలని కోరారు. అప్పుడే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీలు బంగారు తాతారావు, వడ్డాది సింహాచలం, నగర గౌరవ అధ్యక్షులు బంగారు సత్యం అప్పారావు, అధ్యక్షులు ముత్యాల సింహాచలం (పెద్దబాబు),ప్రధాన కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు,కార్యదర్శి కారంగి వీర్రాజు, సహధ్యక్షులు నీలాపు సత్యనారాయణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి కిలారి దుర్గాప్రసాద్,ముత్యాల దుర్గాప్రసాద్ (ఏనుగులు), కోన హేమంత్, చెన్న సింహాచలం, సింగిరెడ్డి సుబ్రహ్మణ్యం, పొట్నూరి రవికుమార్, బంగారు రాజకుమార్, మీసాల సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ సమంజసమే అంటూ

# సుప్రీం తీర్పుపై మాదిగ జాతి హర్షం

*ఆగస్టు 1న మాదిగలకు నిజమైన స్వాతంత్రం*

*పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం*

*మాజీ కార్పొరేటర్ కోరుమిల్లి విజయశేఖర్ ఆధ్వర్యంలో తీర్పు పట్ల సంబరాలు స్వీట్లు పంపిణీ*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సమంజసమే అంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల మాదిగల హర్షం అర్థం చేశారు. రాజమహేంద్ర వరం గోరక్షణపేటలోని మాజీ కార్పొరేటర్, కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ కోరుమిల్లి విజయ శేఖర్ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు తీర్పు పట్ల సంబరాలు నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోరుమిల్లి విజయ శేఖర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 30 ఏళ్ల కాలంగా సాగిందని అన్నారు. 2004లో చంద్రబాబు నాయుడు పాలనలో ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన దానిని ఆపేశారని అన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పురావడం హర్షనీయమని అన్నారు. వర్గీకరణ వలన ఏ వర్గానికి అన్యాయం జరగదని పేర్కొన్నారు. అన్నదమ్ములైన మాల మాదిగలు వర్గాలలో సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ నాయకురాలు యందం ఇందిరా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరక్షణ పేట ప్రెసిడెంట్ కాగాని అప్పారావు, చిర్రా విజయరాజు, పలివెల గురు నాయుడు, గంటాడి సోమరాజు, కోరుమిల్లి రాజశేఖర్, పెదపూడి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల మాదిగల కల నెరవేరింది

*ఎస్సీ వర్గీకరణ పోరాటంలో న్యాయమే గెలిచింది*

*మాజీ కార్పొరేటర్ బొట్ల సూర్యారావు ఆధ్వర్యంలో 14వ వార్డులో నాయకులు విజయోత్సవ సంబరాలు*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సుదీర్ఘకాలం సాగిన ఎస్సీ వర్గీకరణ పై ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమం లో సుప్రీంకోర్టు తీర్పు తో న్యాయమే గెలిచిందని మాజీ కార్పొరేటర్ బొట్ల సూర్యారావు పేర్కొన్నారు. శుక్రవారం 14 వార్డ్ తాడితోట,ఆంధ్రనగర్ లో ఏర్పాటు చేసిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,రాజీవ్ గాంధీ విగ్రహాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొట్ల సూర్యారావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది యువకులు ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం చేసిన పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా తో పాటు,చంద్రబాబు, పవన్ కళ్యాణ్ , ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుజ్జి చౌదరిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును తప్పుపడుతున్న కొందరు స్వార్థపరులు ఉన్నప్పటికీ న్యాయంగా సాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం చివరకు గెలిచిందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలు ఉన్న వాటిని మాల సోదరులే అనుభవించారని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వల్ల ఎస్సీలలో ఉన్న 59 కులాలు సమానంగా వాటా దక్కడంతో పాటు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అమలాపురంలో గెలిచాడు అంటే ఒక్క మాలల ఓట్లతో మాత్రమే గెలవలేదని ఆయన గెలుపుకు మాదిగలు కూడా కృషి చేశారని అన్నారు. రాజ్యాంగ పదవులు అనుభవించిన హర్షకుమార్ సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకించడం రాజద్రోహం క్రిందకి వస్తుందని అన్నారు. ఆగస్టు 1వ తేదీన మాదిగల కొన్ని నిజమైన స్వాతంత్రం వచ్చింది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంక్షేమ సంఘం నాయకులు బంగారు నాగేశ్వరరావు,జనసేన నాయకులు ఇంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈతలపాటి రవి, వైరాల రమేష్, కుందేటి భరత్ కుమార్, మోర్త రాజు,తదితరులు పాల్గొన్నారు.

### ఔదార్యాన్ని చాటుకున్నా

# కన్నాబత్తుల ధర్మరాజు





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో శుక్రవారం స్థానిక చెల్లయ్యమ్మ పేటలో మాజీ ఎస్సీ కుల పెద్ద కన్నాబత్తుల ధర్మరాజు మరణించారు. ఈయన మరణాంతరం నేత్రాలను కుటుంబ సభ్యులు చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ అధినేత వెలగల ఫణికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు కు దానం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈయనకు ఓ కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ధర్మరాజు మృతి పట్ల గ్రామ సర్పంచ్ చంద్రమల్ల రామకృష్ణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు. పొలిమాటి సుధాకర్, కుల పెద్దలు నేతల రాజు, సాదే సత్యనారాయణ, గండి వెంకటరమణ, మిడ్డిపాటి కళాకర్, తదితరులు తమ సంతాపం తెలిపారు.

### 30 ఏళ్ల పోరాటానికి

# న్యాయం జరిగింది

**మండపేట పైడిమల్ల సతీష్ మాదిగ హర్షం వ్యక్తం**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందని జనసేన పార్టీ దళిత నాయకుడు పైడిమల సతీష్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిదని ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని పైడిమల సతీష్ అన్నారు. 2004లో వర్గీకరణ చేసి చట్టం అమలుపరిచారని అదే చట్టం ఈరోజు సుప్రీంకోర్టులో తీర్పునిచ్చిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆధ్వర్యంలో వర్గీకరణ చేయడం అభినందనీయంమని పైడిమల సతీష్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీలను విభజించే కుట్ర ఇది


**వర్గీకరణపై తీర్పు నేపథ్యంలో స్పందించిన ఉల్లం రవి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్న ఎస్సీ కులాలను ఒక పథకం ప్రకారం విభజించడానికి కుట్ర జరుగుతోందని దళిత నాయకులు ఉల్లం రవి ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆయన స్పందిస్తూ,రాజ్యాంగం కల్పించిన షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లను వర్గీకరించాలంటే, రాజ్యాంగ సవరణ జరగాలని పేర్కొన్నారు.రాజ్యాంగ సవరణ లేకుండా ఎలా వర్గీకరిస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వర్గీకరణపై తీర్మానాలు పంపిస్తే, పార్లమెంట్ లో 3/4వంతు మెజార్టీతో రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన పేర్కొంటూ,ఇవేమీ జరక్కుండా సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే ఎలా చెల్లుబాటు అవుతుందని ఆయన పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాలు ఐక్యంగా ఉండాలని, ఇందు కోసం వర్గీకరణ అందరూ వ్యతిరేకించాలని ఆయన కోరారు.

### శాకాంబరి దేవిగా దర్శనమిచ్చిన

# ముత్యాలమ్మవారు



**పి. గన్నవరం విశ్వం వాయిస్‌న్యూస్ :** మండలంలోని ముంగండ గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారు శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు 31 రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. ముంగండ ఆర్యవైశ్య సంఘం సభ్యులు అమ్మవారికి పసుపు కుంకుమ చీర సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మాజీ సర్పంచ్ నేలపూడి దుర్గారావు. మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీగా అన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలోమాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు దంపతులు, మాజీ సర్పంచులు నేలపూడి దుర్గారావు, చిట్టి కుమారి, ఉప సర్పంచ్ పెచ్చెట్టి వెర్రియ్య, నందెపు తాత, బావన పట్టాభి, ముక్కామల సూరిబాబు, బావన శ్రీను, జల్లూరి గుప్త భావన శీను పెచ్చెట్టి సాయి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

### ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో

# చర్చ్‌పేట జంక్షన్‌లో విజయోత్సవ సంబరాలు

**కేక్‌కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సమంజసమే అంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఎపి ఎమ్మార్పీఎస్ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. శుక్రవారం చర్చిపేటలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎపి ఎమ్మార్పీఎస్, మాదిగ ఐక్యవేదిక నాయకులు దొండపాటి కృష్ణఫర్, వెంద్రపాటి వీర్రాజు, అనపర్తి సురేంద్ర కాల రావణ్, కోరిమిల్లి దేవదాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గత 30 సంవత్సరాల కాలంగా ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయం జరిగిందని అన్నారు. ఈ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని అన్నారు. గత 30 సంవత్సరాల కాలంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడిపిన మందకృష్ణ మాదిగ, దండు వీరయ్య మాదిగ, కృపాకర్ మాదిగలకు ఉద్యమ వందనాలు తెలిపారు. 2004లో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు జరిగిందని తిరిగి ఆయన అధికారంలో ఉండగా సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పులకు అనుకూలంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి ఎస్సీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పేట మాదిగ దండోరా నాయకులు పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

### పత్రికల్లో అసత్య ఆరోపణలు చేసిన

# ఈరేటి బ్రహ్మాజీరావు బహిరంగ చర్చకు సిద్ధమా?

**యలగాడ నాగేశ్వరరావు పత్రిక ముఖంగా సవాల్**



**దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈరేటి బ్రహ్మజీరావు నువ్వు చేసిన ఆరోపణలకు నిరూపణ కోసం ఇందుకూరు గ్రామంలో గ్రామ సభలో బహిరంగ విచారణకు సిద్ధమా? అని ఆదివాసి కొండ దొరల సంఘం జిల్లా నాయకులు ఆసత్య ఆరోపణలకు యలగాడ నాగేశ్వరరావు పత్రిక ముఖంగా సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆదివాసి కొండ దొరల సంఘం జిల్లా నాయకులు యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవిపట్నం మండల పరిధిలోని ఇందుకూరు రెవెన్యూ గ్రామకాపురస్తులు ఈరేటి బ్రహ్మజీరావు తండ్రి అప్పన్న దొర (లేటు) అనువారు జులై 23,24 తేదీల్లో కొన్ని పత్రికల్లో యలగాడ నాగేశ్వరరావు అనే నా పై చేసిన అసత్య ప్రచారాలు గిరిజనేతరల నుండి డబ్బులు, బహుమతులు తీసుకొని వారికి మద్దతు పలుకుతున్నారని ఆసత్య ప్రసారాలు, అవాస్తవాలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా న్నారు. నువ్వు నాపై అన్యాయంగా దాడి చేసి తలపై కర్రతో బలంగా నాపై దాడి చేసిందే కాకుండా నాపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు. నువ్వు నాపై చేసిన ఆరోపణలు సాక్ష్యాలు సంబంధిత ఆధారాలతో ఇందుకూరు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గరలో ఉన్న రచ్చబండ దగ్గరికి నువ్వు ఏ రోజున ఏ తేదీన ఎన్ని గంటలకు వస్తావో పాత్రికేయులకు ముఖ్యంగా తెలియజేయాలని సవాళ్లు విసిరారు.యుద్ధ ప్రాతి పదికన నువ్వు నాపై చేసిన ఆరోపణలు నిరూపించడానికి సిద్ధమా అని సవాలు విసిరారు.

### ఆంధ్రాకు రూ. 6 కోట్ల 50 లక్షల

# ఉపాధి పనిదినాలు అదనం

*ఉపాధి హామీ పనిదినాలు పెంపు హర్షణీయం*

*కాకినాడ జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు*



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను 21.5 కోట్ల పని దినాలను కేంద్ర ప్రభుత్వం పెంచడం పట్ల కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు హర్షం వ్యక్తం చేశారు. ఈ పెంపుదలకు కారణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, అడవులు పర్యావరణం, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి, పిఠాపురం శాసన సభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ లకు జిల్లా ఉపాధి హామీ కూలీల తరఫున శ్రీనివాస్ మనఃపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కూలి పని దినాలు పెంపుదల వెనుక పవన్ కళ్యాణ్ కృషిని శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 2023-2024 ఆర్థిక వత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 15 కోట్ల పని దినాలను మాత్రమే కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ పని దినాలు పూర్తి కావడంతో వేరే ఇతరత్రా జీవనోపాధి పనులు లేక ఉపాధి హామి కూలీలు పడుతున్న కష్టాలను గమనించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని నేరుగా ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తెచ్చారు. అదనపు పనిదినాలు కావాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ సూచించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో తీర్మానాన్ని ఆమోదించింది, ఆ మేరకు కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. దీంతో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ. 6 కోట్ల 50 లక్షల పని దినాలను అద నంగా పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఫలితంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి ఉపాధి హామి కూలి పని దినాలు 21 కోట్ల 50 లక్షలకు పెరిగాయి. ఆ ఆమోదం అమలు జరిగితే గనుక 53,000,00 కుటుంబా లకు అదపపు ఆర్థిక లబ్ధి, జీవనాధారం కలగ నుందని జ్యోతుల శ్రీనివాసు వివరించారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది అనడానికి ఉపాధిహామీ కూలీలకు పని దినాలు పెంపే ఒక కారణంగా చెప్పవచ్చని జ్యోతుల శ్రీనివాసు అన్నారు.

కేంద్రప్రభుత్వం ఉపాధి హామి పని దినాలు పెంపు కారణంగా ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రంలో ఉపాధి పొందుతున్న కూలీలకు మరిన్ని ఎక్కువ రోజులు ఉపాధి పొందడానికి అవకాశం ఏర్పడుతుం దని, పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమ దిశగా ఆంధ్రప్రదేశ్లో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రతి ఉపాధిహామీ కూలీ కూడా ఈ పని దినాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగు పరుచుకోవాల్సిందిగా జ్యోతుల శ్రీనివాసు ప్రకటన ద్వారా పిలుపును ఇచ్చారు. ఉపాధి కూలీలకు పని దినాల పెంపుదలకు కారణమైన జనసేనాధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మా సమస్యలను పరిష్కరించండి

## ఎమ్మెల్యేకు బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ వీరగోవిందరావు వినతి



కొత్తపేట వాడపాలెం, విశ్వంవాయిస్ న్యూస్ : ఈతకోట గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే బండారుకి వివరించిన గంట్రోతు.వృక్షుల కోసం పని చేసేవారిని కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవల్ని అందించే అధికారులను నియమించాలి.సమస్యల పరిష్కారానికి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ శాసనసభ్యులు సత్యానందరావుకు వినత పత్రాన్ని అందజేసిన బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ వీరగోవిందరావు కొత్తపేట,సరైన రోడ్లు డ్రైనేజీల మార్గాలు సరిలేక గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే బండారుకి వివరించిన బీజేపీ నేత గంట్రోతు.ఎన్డీయే కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావుని భారతీయ జనత పార్టీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంట్రోతు వీరగోవిందరావు కొత్తపేట మండలంలోని వాడపాలెం గ్రామంలో ఆయన స్వగృహంలో శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని అనేక సమస్యలను పలు విషయాలను ఎమ్మెల్యే సత్యానందరావుకి వివరించి మూడు పేజీలతో వినతపత్రాన్ని అందజేశారు గ్రామంలో చిన్న చెరువుగట్టు శ్రీ సత్తెమ్మవారిఆలయ సమీపంలో పెద్దచెరువుగట్టున ఎస్. సి. ఎస్. టి. ఒసి బీసీ ఏరియాల్లో రోడ్లు డ్రైనేజీలు లేక అధ్వాన్నంగా ఉన్న రోడ్డు మార్గాలు సరిలేకపోవడంతో ప్రజలు చాలా అవస్థలుపడుతున్నారన్నారు ప్రజానీకం తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు ప్రజలు ఇబ్బందులు పడుతూ ఎదుర్కొంటున్న అనేక సమస్యలను బండారు దృష్టికి తీసుకెళ్లారు వృక్షుల కోసం పని చేసేవారిని కాకుండా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవల్ని అందిస్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు పని చేసే అధికారులను నియమించాలని గంట్రోతు కోరారు గ్రామంలోను కాలనిల్లో రోడ్లు డ్రైనేజీలు కింద్రకు వేలాడుతున్న కరెంట్ వైర్లు విద్యుత్ సమస్యలు పంచాలేరువులు.కాలనీకి వెళ్లే రోడ్డు మార్గం ముందు శ్రీమదేశ్వరస్వామివారిపేరుతో స్వర్గీయ మాజీ ప్రధాని వాజ్ పేయ్ ఫోటోతో బండారు సత్యానందరావు కాలనీగా ఆర్చీని ఏర్పాటు చెయ్యాలన్నారు కొత్తసెంటర్లో ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయానికి అనుకుని వంతెనకు చేర్చి భారీ రక్షణగోడను నిర్మాణం చేపట్టాలని దేవాలయాలను అభివృద్ధిచెయ్యాలన్నారు. గ్రామ పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ రామాలయం వెనుకాల మహిళలకు ఉపయోగపడేలా విధంగా పంచాలేరువును పునర్నిర్మాణం చెయవలసిందిగా కోరారు.పాత సెంటర్లో పండు కిరాణా షాపు ప్రక్కన సిమెంట్ రోడ్డు నిర్మాణం దేవరపల్లి వెళ్లే రోడ్డులో డ్రైనేజీలు రోడ్డు నిర్మాణంకు కృషి చేయాలనీ గ్రామంలోఉన్న ఇండ్రస్టియల్స్లో పేద నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని. కాపు కల్యాణ మండపం. కమ్యూనిటీ హాలు నిర్మాణం కోరుతూ పలు మేజర్ సమస్యలను ఆయన ఎమ్మెల్యే బండారు దృష్టికి తీసుకెళ్లారు గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ వారిని కోరారు

# గత ప్రభుత్వంలో ఏ ఒక్క నెల ఒకటో తారీకున జీతాలు తీసుకోలేదు

## సంతోషం వ్యక్తం చేసిన ఎంటీఎస్ ఉపాధ్యాయులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం





మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ : రెగ్యులర్ ఉద్యోగుల తో పాటు ఒకటో తారీఖున జీతం తీసుకోవటం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఎంటీఎస్ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగంలో చేరి రెండు సంవత్సరాలు కావస్తున్న గత ప్రభుత్వంలో ఏ ఒక్క నెల కూడా ఒకటో తారీకు జీతం తీసుకున్న దాఖలాలు లేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి రెగ్యులర్ ఉద్యోగస్తులతోపాటు తమకు కూడా జీతాలు చెల్లించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంటిఎస్ ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా కోటిపల్లి రాంబాబు మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, అదే విధంగా పదవీ విరమణ సమయాన్ని 62 సంవత్సరాలకు పెంచాలని, 12నెలల పూర్తి జీతం చెల్లించాలని 1988 డియస్సి ఎంటిఎస్ ఉపాధ్యాయులు డిప్యూటీ తాసిల్దార్ అశోక్ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల సత్యనారాయణ,టి శాంతా సింగ్, డి సత్యనారాయణ, టీవీఎస్ రామమూర్తి, పివివి సత్యనారాయణ, ఆర్విఎస్ మూర్తి, జివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# సముద్రం ఒడ్డుకు కొట్టుకుని వచ్చిన మృతదేహం

## వాకల గరువు వాసిగా గుర్తింపు



అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ : అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం సముద్రం ఒడ్డుకు శుక్రవారం ఉదయం గుర్తుతెలియని, ఒంటి మీద బట్టలు లేని మగ మృతదేహం కొట్టుకుని వచ్చింది.మృతదేహం వద్దకు చేరుకున్న పోలీస్లు నిన్న మొన్నటిలో వేటకు వెళ్లి ప్రమాదవ శాత్తు పడిపోయి చనిపోయి ఉంటదని అల్లవరం పోలీస్ లు తెలిపారు, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం అమలాపురం ప్రభుత్వ హాస్పిటల్కి తరలించారు. పోలీస్లు మృతుని వివరాలు సేకరించగా అంబాజీపేట మండలం వాకలగరువు చెరువుగట్టు కు చెందిన పేరాబత్తుల చంద్ర రావు వయస్సు సుమారు 60 సంవత్సరాలు గా పోలీస్ లు గుర్తించారు. గురువారం సాయంత్రం 2 గంటల సమయం లో బహిర్భుమి కి వెళ్లి కాలవ గట్టున జారీ పడిపోయి ఉంటదని బట్టలు ఏమి వేసుకోలేదని ఒక్క నిక్కరు మాత్రమే వేసుకునే వాడని మెంటల్ గా చంద్ర రావు పరిస్థితి బాలేదని మృతుని కుటుంబ సభ్యులు పోలీస్ లకు తెలిపారు. పోస్టుమార్టం తరవాత మృతిని బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు.మృతదేహాన్ని అంబులెన్సు లో హాస్పిటల్ కి తరలించే విషయం లో అల్లవరం పోలీస్ లు ఏ ఎస్ ఐ జంగా సత్యనారాయణ, కానిస్టేబుల్ ధర్మ, డ్రైవర్ రాంబాబు సేవలు మృతదేహాన్ని చూడటానికి విచ్చేసిన ప్రజలు అందరిని ఆశ్చర్యానికి గురిచేసాయి.

# వరద నష్టంపై నివేదికలు ఇవ్వాలి

## మండల ప్రత్యేక అధికారి మూర్తి



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కర్నీడి మూర్తి మండల స్థాయి అధికారులు కు వరద నష్టం అంచనాల పై సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి మూర్తి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు, వరదలకు నష్ట పోయిన వరి పంటల పై నివేదిక ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారిని ఆదేశించారు, గ్రామాల్లో పారిశుధ్యం విషయంలో శ్రద్ధ చూపాలని ఈఓ ఆర్డీ ను ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్తలు పై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని గోడి లంక వైద్య అధికారిణి డా.సుమ ను ఆదేశించారు బోడస కుర్రు, సామంత కర్రు, గుండె పూడి వాటర్ స్కీమ్ ల వద్ద నిర్వహణ లోపాలు లేకుండా చూసి ప్రజలకు సురక్షిత త్రాగునీరు సరఫరా చేయాల ని ఏ ఈ స్వామి ను ఆదేశించారు ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహసీల్దార్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న మోటార్ బైక్



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ : శుక్రవారం అమలాపురం మండలం బండారు లంక ఆర్ ఆర్ నగర్ చెక్ పోస్ట్ వద్ద అమలాపురం నుండి వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్న మోటార్ బైక్ అరటి గెలల లోడుతో వెళ్తున్న బైకును ఢీకొన్న బస్సు వాహనదారుడుకి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు.. సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు అమలాపురం పట్టణ పోలీసులు చేస్తున్నారు.

### 14వ వార్డులో ప్రపంచ

# తల్లిపాల వారోత్సవం




రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా సిడిపిఓ సిహెచ్.నరసమ్మ, సూపర్వైజర్ వి. నాగవేణి,ఏ డబ్ల్యు డబ్ల్యు ఎం.పద్మ,హెల్పర్ డి దేవి ఆధ్వర్యాన ఆగస్టు 1నుంచి తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక 14వ వార్డు సమగ్ర శిశు అభివృద్ధి పథకం శారదానగర్ 1లో కార్యక్రమాన్ని నిర్వహించి,తల్లిపాల విశిష్టత వివరించారు.శిశువు పుట్టిన వెంటనే తల్లినుంచి వచ్చే ముర్రుపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని,అందుకే పుట్టిన గంటలోనే తల్లిపాలు అందించాలని సూచించారు. దీనివలన బిడ్డ ఆరోగ్యంగా పెరగ డంతో పాటు ఐ క్యూ కూడా పెరుగుతుందని, తల్లి బిడ్డ అనుబం ధం బలపడుతుందని చెప్పారు. తల్లిపాలు ఖర్చుతో కూడుకు న్నవి కాదని, పోతపాలు ఎంతో ఖర్చుతో కూడుకున్నవే కాకుండా అనారోగ్యాన్ని కలిగిస్తాయని తెలిపారు. గర్భిణీగా ఉన్నప్పుడే బలమైన ఆహారం అందిస్తే, తల్లికి పాలుపడి, ప్రసవం అనంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని వివరించారు.

### సుదీర్ఘకాల పోరాటంలో సుప్రీంకోర్టు

# తీర్పుపై మాదిగల హర్షం



పి. గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ : బిజెపి మాత్రమే మాకు న్యాయం చేయగలిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతోటే మాకు న్యాయం జరిగింది అంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులుఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ శ్రేణులు పి.గన్నవరంలో గురువారం విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు పి. గన్నవరం త్రీ రోడ్డు జంక్షన్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మీడియా పూర్వకంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగలకు ఉప కులాలకు న్యాయం జరిగిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంగా వచ్చి వంద రోజులు పూర్తవక ముందే మమ్మల్ని గుర్తించినందుకు బిజెపి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుఅనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోరాట యోధులు తవిటికి రాజుచే కేకు కట్ చేయించారు. ఈ కార్యక్ర మంలో తవిటికి బుజ్జి, పెదపూడి రాము, సురేష్. తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి వద్దకే

# ఎన్టీఆర్ పింఛన్ భరోసా



యర్రగొండపాలెం విశ్వంవాయిస్: యర్రగొండపాలెం పట్టణం లోని సచివాలయం -1, 3 పరిధిలో యర్రగొండపాలెం నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పంచా యతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పింఛన్ పంపిణీ దారులు ఇంటి వద్ద పింఛన్ దారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ వృద్ధులకు - రూ - 4000/-, వికలాంగ ప్రతిభావంతులకు -రూ - 6000/- అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అందజేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను, టిడిపి నాయకులు మస్తాన్ వలి, మూడవ వార్డ్ మెంబర్ చేదూరి కిషోర్, జనసేన నాయకులు ఆకుల రమేష్, టిడిపి నాయకులు గోళ్ళ సుబ్బా రావు, పి కిషోర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు

# రాజ్యాంగ విరుద్ధం



అల్లవరం విశ్వంవాయిస్ న్యూస్ : దళిత ఐక్యత స్పూర్తి అన్న పి.వి.రావు విగ్రహం వద్ద అల్లవరం మండలం తాడికోన గ్రామం అంబేద్కర్ యువజన సంఘం నిరసన వ్యక్తం చేశారు. ఆనాడు కీ.శే. పి.వి.రావు గారి నేతృత్వంలో చారిత్రాత్మక ఉద్యమాల కార ణంగా ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో నేడు కులతత్వ, మతతత్వ పార్టీల సంకీర్ణంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను వర్గీకరణ పేరుతో విడగొట్టే ప్రయత్నం చేస్తూ తమ పబ్బం గడుపు కోవడానికి కుట్రలు చేస్తుందని యువజన సంఘం ఆరోపించింది. ఈ కుట్రపూరితమైన రాజకీయాలను తిప్పి కొట్టడానికైన ప్రతీ ఒక్క దళితుడు సిద్ధంగా ఉండాలని యువజన సంఘం నాయకులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దాసరి బాలస్వామి, సబ్బతి సత్తిరాజు, దాసరి దానయ్య, బదుగు నాగార్జున, బదుగు రాజు, గుమ్మళ్ల వరుణ్, ఉండ్రు పేరయ్య, దాసరి వర ప్రసాద్, అయితాబత్తుల నాగరాజు, దాసరి శ్రీను, విప్పర్తి నాని, బదుగు చిన్న, ఉల్లింగి శీను, దాసరి వెంకటేష్, దొరబాబు, దాసు, మహిళలు పాల్గొన్నారు.

### తల్లిపాలే పుట్టిన

# బిడ్డకు అమృతం



యర్రగొండపాలెం విశ్వంవాయిస్: అమృతతుల్యమైన తల్లిపాల విలువను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని దూపాడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు పి లక్ష్మి అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం మండలంలోని బోయలపల్లి అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సంధర్భంగా తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పి లక్ష్మి మాట్లాడుతూ తల్లి పాల ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. భవిష్యత్తును నిర్దేశించే ఆరోగ్యవంతమైన యువత తల్లి పాల ద్వారానే సాధ్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని చెప్పారు. బిడ్డకు మొదటి టీకా తల్లిపాలేనన్నారు. తాగితే బిడ్డకు తాపిస్తే తల్లికి ఎన్నో విధాలైన ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చే వరకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే తాపించాలని, బిడ్డకు రెండు సంవత్సరాలు వయసు వచ్చినంత వరకు తల్లిపాలు ఇవ్వ వచ్చునని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ముఖ్యంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాల న్నారు. కాన్పు అయిన అరగంటలోపు తల్లిపాలు బిడ్డకు ఇచ్చేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. ముర్రుపాలలో బిడ్డకు ఉపయోగపడే అనేక పోషక విలువలు, వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో (ఎంఎల్ హెచ్ పి) పి రమాదేవి, ఏఎన్ఎం మేరీ, ఆశ వర్కర్ ఆదిలక్ష్మి,మల్లి వర్కర్ హెల్త్ మేల్ ఎంవి కాశయ్యతో పాటు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు వర్గీకరణపై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ

## మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేసిన జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు



కొత్తపేట ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్ : ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు వర్గీకరణ పై ఎం ఆర్ పి ఎస్ దాఖలు చేసిన పిటి షన్పై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని కొమ్మర వీర రాఘవులు ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నారు ఎస్.సి వర్గీకరణకు 30 సంవత్సరాల నుండి సుదీర్ఘ పోరాటం చేసిన ఎం.ఆర్. పి.ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకి కొత్తపేట నియోజకవర్గ పరిధిలో మెర్లపాలెం గ్రామంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లోల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధం, ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు యార్ల గడ్డ సత్తిబాబు.మాదిగ,ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర వీర రాఘవులు మాదిగ,ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి గంధం యాకోబు మాదిగ,ఎం.ఎస్.పి నియోజకవర్గ అధ్యక్షుడు కాపా నాగరాజు మాదిగ, తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు కముజు శ్రీను, సవరపు శ్రీను, కొమ్ము నారా యుడు, ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు తోత్తరమాడి శ్రీనివాసరావు మాదిగ,ఎం.ఎస్.పి ఆత్రేయపురం మండల అధ్యక్షుడు ముప్పిడి పండు,ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడు రాచర్ల అరుణ, ఎం.ఎస్.పి రావులపాలెం మండల అధ్యక్షుడు యార్లగడ్డ మమ్ము, ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు కొడమంచిలి చిరంజీవి,కొమ్మర రాజు,డేవిడ్, సర్వారాయుడు, చంద్రశేఖర్, పోసిపో రాజు, కిషోర్, ఆగస్టీన్, చంటి,యార్లగడ్డ సత్తియ్య, సవరపు సత్తియ్య నియోజక వర్గ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడే ఉచిత వైద్య శిబిరం

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ : లీగల్ లిటరసీ క్యాంపులలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సౌజన్యంతో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల మూడో తేదీ శనివారం ( ఈరోజు ) అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వరద నష్టంపై నివేదికలు ఇవ్వాలి

## మండల ప్రత్యేక అధికారి మూర్తి



**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కర్రీడి మూర్తి మండల స్థాయి అధికారులు కు వరద నష్టం అంచనాల పై సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి మూర్తి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు, వరదలకు నష్ట పోయిన వరి పంటల పై నివేదిక ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారిని ఆదేశించారు, గ్రామాల్లో పారిశుధ్యం విషయంలో శ్రద్ధ చూపాలని ఈఓ ఆర్డీ ను ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రభల కుండా ముందు జాగ్రత్తలు పై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని గోడి లంక వైద్య అధికారిణి డా.సుమ ను ఆదేశించారు బోడస కుర్రు, సామంత కుర్రు, గుండె పూడి వాటర్ స్కీమ్ ల వద్ద నిర్వహణ లోపాలు లేకుండా చూసి ప్రజలకు సురక్షిత త్రాగునీరు సరఫరా చేయాల ని ఏ ఈ స్వామి ను ఆదేశించారు ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహసీల్దార్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి

# డొక్కా సీతమ్మ పేరు పెట్టడం

## ఆనందదాయకం : ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి. గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో ఉన్న నిరాతన్నధాత్రి డొక్కా సీతమ్మ నివాసం వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు ప్రభుత్వ పాఠశాలలో అమలు చేసే మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొని తొలుత డొక్కా సీతమ్మ నివాసాన్ని సందర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం అన్నదానం చేస్తూ చరిత్రకెక్కిన డొక్కా సీతమ్మ ఖ్యాతిని, ఆమె సేవ నిరతిని దేశవ్యాప్తంగా చాటి చెప్పే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ నాలుగవ తరానికి చెందిన వారసులైన డొక్కా భీమ కామేశ్వరరావు దంపతులను ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం ప్రభుత్వపథకాలకు మహానుభావుల పేర్లు పెట్టిన కూటమి ప్రభుత్వానికే కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ చెల్లుబోయిన గంగాదేవి, సర్పంచ్ పసల పూడి రామకృష్ణ, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, తేదేపా, జనసేన మండల అధ్యక్షులు తోలేటి సత్తిబాబు, సాదనాల జెడి, ఎంపీటీసీలు సమైక్య అధ్యక్షులు పాదములను సూర్యనారాయణ, పప్పుల సాయిబాబు. అవని గద్ద సత్తిబాబు. షేక్ దొరబాబు. సర్పంచులు నూకపెయ్యి ప్రసన్నకుమార్, గుడాల రాముడు, యర్రం శెట్టి తాతకాపు. ఎన్డీఏ నాయకులు బొంతు పెదబాబు. మైపాల్ తాతాజీ. సంసాని పెద్దిరాజు..గుత్తుల రామకృష్ణ, గనిశెట్టి ఈశ్వర్, బోరుసు శేఖర్,యన్నాబత్తుల వెంకటేశ్వరరావు, కొవనాతి సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ సొసైటీ నూతన సీఈవోగా ఆకుల



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ సొసైటీ నూతన సీఈఓ గా సీనియర్ అసిస్టెంట్ ఆకుల వెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సీఈవోగా బాధ్యతలు నిర్వహించిన సుధాకర్ వర్మ జూలై 31వ తేదీన పదవీ విరమణ చేశారు. దీంతో వెంకటరమణ ఆగస్టు ఒకటో తేదీ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమణను కోరుకొండ సొసైటీ మాజీ అధ్యక్షులు నాగా రమేష్ తదితరులు పూలమాలలు వేసి సాల్వో ఘనంగా సత్కరించారు. సొసైటీ సిబ్బంది, పలువురు రైతులు రమణను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది మాజీ సీఈఓ సుధాకర్ వర్మ, గుగ్గిలం రవి, సూర్యచంద్రం, వీరన్న దొర, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల అభీష్టం మేరకే

# నూతన ఆర్టీసీ సర్వీసులు ప్రారంభం

## ప్రజలు ఆదరిస్తే మరిన్ని సర్వీసులు : శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ




**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** ప్రజల అభీష్టం మేరకే పక్క గ్రామాల్లో నూతన ఆర్టీసీ సర్వీసులను ప్రారంభిస్తున్నామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం కోరుకొండ బూరుగుపూడి గుమ్ములూరు బుచ్చింపేట ఉండేశ్వరపురం తొర్రేడు గ్రామాల మీదుగా రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నూతన ఆర్టీసీ సర్విస్ కు బత్తుల దంపతులు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. దీంతో ఆయా గ్రామాల విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ బత్తుల దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి ఎన్డీఏ ప్రభుత్వానికి పట్టం కట్టారని అటువంటి ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. పలు గ్రామాల్లోని విద్యార్థులు, కూలీలు అనునిత్యం ఉదయం సాయంత్రం గమ్యం చేరుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారన్నారు. వారి అభీష్టం మేరకే కోరుకొండ మండలంలో ఈ సర్విస్ ప్రారంభించమని, ప్రజలు ఆర్టీసీని ఆదరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలన్నారు. రాజానగరం మండలంలో రాజమహేంద్రవరం, హౌసింగ్ బోర్డ్ కాలనీ, తుంగపాడు రాధేయపాలెం తదితర గ్రామాల మీదిగా మరో నూతన సర్వీస్ను ప్రారంభించామన్నారు. గతంలో ఈ గ్రామాలకు సిటీ బస్ సర్వీస్ ఉండేవని, ఇప్పుడు అవి లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టాలు తీర్చడానికి ఈ సర్వీసులు ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం డిపిటిఓ షర్మిల అశోక, గోకవరం డిపో మేనేజర్ యు రామన్న, ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కందుల దుర్గేష్‌ని మర్యాదపూర్వకంగా

# కలసిన బి. జె. పి నాయకులు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్**

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని శుక్రవారం రాజమండ్రిలో మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం బిజెపి జిల్లా కార్యదర్శి గొడవర్తి రామచంద్రరావు పాల్గొన్నారు.

# అధ్యాపకురాలకు సన్మానం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఉమెన్స్ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాల గా పనిచేస్తున్న జీడిగుంట మౌనిక జంతు శాస్త్ర విభాగంలో ఇటీవల పీహెచ్డీ పట్టా పొందటంజరిగింది. గురువారం కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ కోటిలింగం కవల అధ్యక్షతన ఆమెను ఘనంగా సన్మానించారు. కళాశాల తెలుగు అధ్యాపకుడు ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల లో మౌనిక అధ్యాపకురాలుగా పనిచేస్తూ పీహెచ్డీ పట్టా పొందటం పట్ల కళాశాలకే గర్వకారణమని అన్నారు. ఆమె భర్త ములపర్తి శ్రీనివాసరావు అమలాపురం కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ కె శిరీష. అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ శాకంబరీ దేవి ని దర్శించుకున్న

# ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట టౌన్,** విశ్వంవాయిస్ : పట్టణంలోని గాంధీనగరంలో ఉన్న శ్రీ విజయ దుర్గా అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం ఆషాడమాసం సందర్భంగా శాకంబరీ దేవి అలంకరణలో దుర్గమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సదరు ఆలయంను సదర్శించి, శాకంబరీ దేవి ని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జొన్నపల్లి సూర్యారావు, యలమంచిలి శ్రీను, పిల్లా గణపతి, రాజు, శెట్టి రవి, బొజ్జా నరసింహమూర్తి, బండారు రాజు, తదితర్లు పాల్గొన్నారు.

### శంఖవరం తాహసీల్దారుగా

# పెద్దిరెడ్ల శ్రీనివాస్



**శంఖవరం, విశ్వంవాయిస్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం తాజా తాహసిల్దారుగా పెదిరెడ్ల శ్రీనివాస్ నియమితులు అయ్యారు. ఈ మేరకు ఆయన పూర్తి అదనపు బాధ్యతల తాహసిల్దారుగా గురు వారం విధులను స్వీకరించారు. ఈయన ఇదే రెవిన్యూ కార్యాలయంలో కొన్నేళ్లుగా ఉప తాహసిల్దారుగా విధులను నిర్వహిస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఇక్కడ తాహసిల్దారుగా విధులను నిర్వర్తించిన వి.రాజకుమారి జూలై 31 బదిలీపై వెళ్లారు. ఈమె స్థానంలో తాత్కాలిక ప్రాతిపదికన శ్రీనివాస్ నియమితులు అయ్యారు. ఆదివారం అమావాస్య గడిస్తే సోమ, మంగళ, బుధవారం రోజుల్లో వేరే కొత్త తాహసిల్దారు ఇక్కడ విధుల్లో చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంది. క్రొత్త తాహసిల్దారు ఇక్కడ చేరేందుకు ఈ నియమావళి ఆటంకం కూడా కావచ్చు. నూతన తాహసిల్దారు వచ్చి చేరేంత వరకూ ఇప్పటికే ఉప తాహసిల్దారుగా ఉన్న పెదిరెడ్ల శ్రీనివాస్ మాత్రం యథావిధిగా తాహసిల్దారు విధుల్లో కూడా కొనసాగుతారు. లోగడ ఇక్కడ ఉప తాహసిల్దారుగా విధులను నిర్వహిస్తూ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉప తాహసిల్దారు పురస్కారాన్ని పెదిరెడ్ల శ్రీనివాస్ అందుకున్నారు.

### సుదీర్ఘకాల పోరాటంలో


# సుప్రీంకోర్టు తీర్పుపై మాదిగల హర్షం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ శ్రేణులు విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా పూర్వకంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగలకు ఉప కులాలకు న్యాయం జరిగిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తవక ముందే మమ్మల్ని గుర్తించినందుకు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కేకు కటింగ్ చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ఉపకరణాల మంజూరు గుర్తింపు శిబిరము

## అందరూ సద్వినియోగం చేసుకోవాలి జిల్లా దివ్యాంగులు అధ్యక్షులు మండపాక అప్పన్న దొర



**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశములతో ఏఎల్ఐఎంసిఓ సంస్థ సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ జరుగుతుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తెలియజేశారు. జగ్గంపేట నియోజకవర్గంలో శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు సహాయ ఉపకరణముల కొరకు గుర్తింపు శిబిరము ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆగష్టు 3వ తారీఖున ఉదయం 9 గంటలకు జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద శిబిరం నిర్వహిస్తామన్నారు. అర్హులకు మూడు చక్రంల సైకిల్, వీల్ చైర్స్, చంక కర్రలు, కృత్రిమ కాళ్లు, కాలిపర్స్, రోలేటర్స్, చెవి మిషన్లు,వాకింగ్ స్టిక్స్, లెప్రసీ సోకినవారికి ఏడిఎల్ కిట్స్, సిపి చైర్ బ్యాటరీ ఆపరేటేడ్ మూడు చక్రాల సైకిలు వంటి ఉపకరణముల గుర్తింపు నమోదు జరుగుతుందన్నారు. అర్హులు సదరము ధ్రువీకరణ పత్రము రేషన్ కార్డు ఆధార్ కార్డు యు డిఐడి కార్డులతో హాజరు కావాల న్నారు. లబ్ధిదారుల వైకల్య పరిచి తుని బట్టి ఉపకరణాల ఏర్పాటు మంజూరు జరుగుతుందన్నారు. అర్హులైన వారు శిబిరానికి శనివారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కాకినాడ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తెలిపారు.

### బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాలను ప్రారంభించిన

# జిల్లా కలెక్టర్ .ఎ. తమీమ్ అన్సారియ



**ఒంగోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** పిల్లలకు అస్థి, మంచి చదువు ఇవ్వాలని తపన పడతామో, అలానే తల్లి పాలు ఇవ్వడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడం ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవాలని, తల్లి నేను కూడా ఇదే నిర్ణయం తీసుకున్నా అని జిల్లా కలెక్టర్ తమీర్ అన్సారియ పిలుపునిచ్చారు. జి జి హెచ్ (రిమ్స్) లో బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల ను కలెక్టర్ లాంచనంగా ప్రారంభించారు. డా .ఎలిజి బెత్ అధ్యక్షత వహించారు. తల్లి పాలు పలు కారణాల వల్ల ఇవ్వలేక పోయే తల్లులకు మదర్ ఫీడ్ బ్యాంక్ జిల్లాల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించామని ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. 1000 రోజుల పాటు తల్లి ఇవ్వడం ఎంతో ఉత్తమమైన మార్గం అని, ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఇద్దరు బిడ్డల తల్లిగా వారికి కూడా ఇదే తరహా పద్ధతిలో తల్లి పాలు ఇవ్వడానికి నేను సిద్ధంఅయ్యామని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా ఏ.ఏడుకొండల రావు మాట్లాడుతూ బిడ్డకు తన పాలు ఇవ్వని తల్లుల్లో బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశాల వున్నాయని, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తల్లి పాలు ఇవ్వడం తప్పనిసరి అని అన్నారు. జిజిహెచ్ లో పనిచేస్తున్న సిబ్బంది తో పాటు వచ్చే రోగులకు ఫీడ్ రూమ్స్ ఏర్పాటు చేశామని, వారం పాటు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జి జి హెచ్ సూపరింటెండెంట్ డా .దుర్గా దేవి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల ఆరోగ్య కేంద్రాల్లో మరియు ప్రజలకి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా వైద్య అధికారి సురేష్ కుమార్ తెలిపారు.

### బాల కార్మికులను నిర్మూలించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్


# కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా



**ఒంగోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన పై ఆగష్టు 1 నుండి 31 వరకు జిల్లాలో నిర్వహించే ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా చేయడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రకాశం జిల్లాను బాల కార్మికుల రహితగా చేయాలన్నారు. జిల్లాలో ఆగష్టు 1 నుండి 31 వరకు జిల్లాలో బాల కార్మికుల నిర్మలనకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి వారిని పాఠశాలలో చేర్పించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. డ్రైవ్ నిర్వహించి బాల కార్మికుల ను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెల్లుతున్నారా లేదా అని మళ్ళీ ఒక్కసారి సంబందిత అధికారులు పరిశీలించాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలో ఉండాలని పనిలో కాదన్నారు. బాలలను పనిలోకి పంపించడం నేరమవుతుందని, బాలలను బడికి పంపించాలని వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వాలు పిల్లల చదువు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ఎక్కడైనా పనిలో ఉంటే ఆ బాలలను బడిలో చేర్పించాలన్నారు. ఎవ్వరైనా పిల్లలను పనిలో పెట్టుకుంటే అలాంటి యజమాన్యం పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆగష్టు 1 నుండి ఆగష్టు 31 వరకు జిల్లాలోను మరియు మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఐసిడిఎస్, పోలీస్, మెడికల్ తదితర శాఖల అధికారులు, సమన్వయం చేసుకొని మండల స్థాయిలో కూడా బాల కార్మిక నిర్మూలనపై క్షేత్రస్థాయిలో పర్యటించి, బాల కార్మికులను, బడి మానివేసిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడంతో పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ గాయత్రి దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీమతి మాధురి, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సురేష్ కుమార్, పిల్ల సంరక్షణ అధికారి దినేష్ కుమార్, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ రామాంజనేయులు, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ శ్రీ ఆర్ సునీల్ కుమార్, పోలీసు శాఖ అధికారులు, కార్మిక శాఖ సహాయ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాల కార్మికుల నిర్మూలనపై జిల్లాలో ఆగష్టు 1వ తేదీ నుండి నెల రోజుల పాటు చేపట్టనున్న ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు.

# కియరా స్టన్నింగ్ బ్యాక్ లెస్ లుక్



కియారా అద్వానీ నెవ్వర్ బిఫోర్ లుక్ తో హెడ్ టర్నర్ గా మారింది. ఈ బ్యూటీ లేటెస్ట్ క్ లెస్ బాడీకాన్ లుక్ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోందంటే అతిశయోక్తి కాదు. కియరా ఫ్యాషన్ సెన్స్, బహిరంగ ప్రదర్శనలు, ఫోటోషూట్‌లు ఎప్పటికీ హాట్ టాపిక్స్. తాజాగా ఈ బ్యూటీ బ్యాక్‌లెస్ ఫాక్స్ లెదర్ వేషధారణలో మెరుపులు మెరిపించింది. స్మోకీ ఐస్... చంకీ యాక్సెసరీస్ తో కియరా స్టన్నర్ గా కనిపిస్తోంది. కియరా తో పాటు ఈ ఫోటోషూట్ లో హాట్ లేడీస్ కరీనా కపూర్ ఖాన్, సుహానా ఖాన్ కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోషూట్ ఇంటర్నెట్ లో నిప్పులు చెరుగుతోంది. కియరా స్టన్నింగ్ లుక్ కి ఫ్యాన్స్ ఫిదా అయిపోయామని ప్రశంసిస్తున్నారు. బ్యాక్ లెస్ బాడీ కాన్ లుక్ లో కియరా టూమచ్ హాలిగా ఉందంటూ కామెంట్ చేస్తున్నారు. తన కోసం లవ్, హార్ట్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు. కియారా అద్వానీ ఇటీవల తన 33వ పుట్టినరోజును జరుపుకుంది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా నుండి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అందుకోగా, అభిమానుల నుంచి విషెస్ వెల్లువెత్తాయి. జూలై 31, బుధవారం నాటికి కియరాకు 33 ఏళ్లు నిండాయి. కియరా పుట్టినరోజు సందర్భంగా శంకర్ %-%గేమ్ ఛేంజర్ పోస్టర్‌ను విడుదల చేసారు. ప్రొడక్షన్ హౌస్ ఈ చిత్రంలో కియారా పాత్ర పేరు జాబిలమ్మ అని వెల్లడించింది. మరోవైపు కియారా క్యూలో వరుస సినిమాలు ఉన్నాయి. రణవీర్ సింగ్ సరసన కియరా డాన్ 3 లో నటించనుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 లో కూడా కియరా ఒక కథానాయికగా నటిస్తోంది.

సినీ వాయిస్ CINEMA




## విశ్వంభరలో ఫ్యాన్స్‌కి పండగ

మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ తో పాటు ప్రతి తెలుగు ప్రేక్షకుడు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా విశ్వంభర అనడంలో సందేహం లేదు. బింబిసార వంటి విభిన్నమైన సోషియో ఫాంటసీ సినిమాను తీసి సూపర్ హిట్ దక్కించుకున్న దర్శకుడు వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర సినిమా రూపొందుతోంది. చాలా ఏళ్ల తర్వాత చిరంజీవిని సోషియో ఫాంటసీ సినిమాలో చూపించబోతున్నట్లుగా ఇప్పటికే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కనుక అంచనాలు మరింత పెరిగాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాల్లో ఎక్కువ శాతం భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. కనుక విశ్వంభర అంతకు మించి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశ్వంభర సినిమాలో చిరంజీవి ఉండటం ప్రధాన ఆకర్షణ అంటే అంతకు మించి అన్నట్లుగా విజువల్స్ ఉండబోతున్నాయట. సాధారణంగా చిరంజీవి ఉంటే మిగిలినవి అన్నీ కూడా చిన్నబోతాయి. కానీ ఈ సినిమాలో చిరంజీవి ని డామినేట్ చేసే విధంగా వీఎఫ్ఎక్స్ వర్క్ మరియు సెట్స్ ఉంటాయనే ప్రచారంను యూనిట్ సభ్యులు చేస్తున్నారు. సినిమా కోసం నిర్మాతలు చేస్తున్న ఖర్చులో అత్యధిక మొత్తంను సెట్స్ మరియు వీఎఫ్ఎక్స్ వర్క్ కోసం కేటాయించాడట దర్శకుడు. చిరంజీవి స్థాయి సినిమా ఈ మధ్య కాలంలో రాలేదు అంటూ మెగా ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారికి ఈ సినిమాతో పూర్తి స్థాయి సంతృప్తి దక్కడంతో పాటు, వారికి పండగ ఖాయం అనే టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష హీరోయిన్ గా నటిస్తుంది. ఇంకా ఈ సినిమాలో పలువురు ముద్దుగుమ్మలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిరంజీవి ని హిట్లర్ తర్వాత అన్నయ్యగా ఈ సినిమాలో చూడబోతున్నామని కూడా సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు వచ్చిన వార్తలు, యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న లీక్ ల నేపథ్యంలో ఫ్యాన్స్ అందరికి 2025 సంక్రాంతి డబుల్ అయ్యే విధంగా విశ్వంభర ఉంటుందని మీడియా వర్గాల వారు భావిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత కీరవాణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటికే పలు పాటల రికార్డింగ్ కూడా పూర్తి అయ్యాయి. అక్టోబర్ వరకు షూటింగ్ కూడా పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి.



## విజ్జీ పాప హిందీ సినిమా ముచ్చట

పెళ్లి సందడితో టాలీవుడ్ లో అడుగు పెట్టి, ధమాకా సినిమాతో సూపర్ హిట్ ను దక్కించుకుని, భగవంత్ కేసరి సినిమాలో విజ్జీ పాపగా నటించి విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ఈ అమ్మడు టాలీవుడ్ లో మోస్ట్ బిజీ హీరోయిన్ అనడంలో సందేహం లేదు. కొన్ని ఫ్లాప్స్ పడ్డా కూడా శ్రీలీల జోరు కంటిన్యూ అవుతోంది. కేవలం టాలీవుడ్ లోనే కాకుండా కోలీవుడ్ లో కూడా ఈ అమ్మడికి ఆఫర్లు వస్తున్నాయి. ఇక కన్నడంలో ఈమె సినిమాలు మొదటి నుంచి కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ఇలాంటి సమయంలో బాలీవుడ్ నుంచి ఈ అమ్మడికి సినిమా ఆఫర్ వచ్చింది, దాన్ని ఈమె కాదన్నది అనే వార్తలు వచ్చాయి. బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్ నటిస్తున్న ఒక కామెడీ ఎంటర్‌టైనర్ మూవీలో హీరోయిన్ పాత్ర కోసం శ్రీలీలను సంప్రదించారు అనే వార్తలు వచ్చాయి, అందుకు ఆమె తిరస్కరించింది అంటూ కూడా పుకార్లు షికార్లు చేశాయి. సౌత్ సినిమాలను నమ్ముకుని హిందీ సినిమా వద్దు అనుకోవడం ఏంటి అంటూ చాలా మంది విమర్శించారు. శ్రీలీల హిందీ సినిమా విషయమై అసలు విషయం క్లారిటీ వచ్చింది. వరుణ్ ధావన్ నటిస్తున్న సినిమాని నిర్మిస్తున్న రమేష్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మా సినిమా కోసం ఏ ఒక్క హీరోయిన్ ను సంప్రదించలేదు అంటూ క్లారిటీ ఇచ్చాడు. వరుణ్ ధావన్ పై కీలక సన్నివేశాల చిత్రీకరణ తో మొదటి షెడ్యూల్ పూర్తి అయ్యింది. త్వరలో రెండో షెడ్యూల్ ప్రారంభిస్తాం. అప్పటి వరకు హీరోయిన్ విషయంలో ఒక స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. హీరోయిన్ ను ఎంపిక చేసిన వెంటనే మీడియా కి తెలియజేస్తాం. ఈలోపు ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు పుకార్లను పుట్టించవద్దు అంటూ ఆయన పేర్కొన్నాడు. శ్రీలీల ప్రస్తుతానికి తెలుగు మరియు తమిళ సినిమాలతో బిజీగానే ఉంది. హిందీ సినిమా ఆఫర్ వచ్చినా చేసే అవకాశాలు ఉన్నాయి. కనుక వరుణ్ మూవీ ని శ్రీలీల వద్దు అనుకోవడం అనేది పుకారే అని తేలిపోయింది.

క్రీడా వాయిస్

# రాష్ట్ర తైక్వాండో పోటీలు

## విజయనగరం నుండి 38 మంది క్రీడాకారులు



ఈ నెల 3, 4 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కాడేట్ తైక్వాండో పోటీలు అనంతపూర్ జిల్లా తాడిపత్రిలో జరగబోతున్నాయి. ఈ రాష్ట్ర పోటీలలో విజయనగరం జిల్లా నుండి 38 మంది క్రీడాకారులు పాల్గొనబోతున్నారు. జిల్లా నుంచి పాల్గనే క్రీడాకారులకు కోచ్, మేనేజర్ గా ఎం గగన్ సాగర్ దొర, కె.చైతన్య, రిఫ్రీ గా కె.దీపిక వ్యవహరించనున్నారు. ఈ రాష్ట్ర పోటీలకు బయలుదేరుతున్న క్రీడాకారులకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గురాన.అయ్యలు, సి.హెచ్. వేణుగోపాల్ రావు అభినందనలు తెలియచేశారు.

## హ్యాట్రిక్ పతకాలే లక్ష్యంగా మనుబాకర్



ఒలింపిక్స్‌లో హ్యాట్రిక్ పతకాలే లక్ష్యంగా భారతీయ షూటర్ మనుబాకర్ (22) దూసుకెళ్తోంది. శుక్రవారం 25మీ. షూటింగ్‌లో అనూహ్యమైన ప్రతిభ కనబరిచింది. ప్రెసిషన్ రౌండ్‌లో 294 పాయింట్లు, ఆ తర్వాత ర్యాపిడ్ రౌండ్‌లో 296 పాయింట్లు (మొత్తం స్కోర్ 590) సాధించింది. క్వాలిఫికేషన్‌లో రెండో స్థానంలో నిలిచి .. ఫైనల్‌కు అర్హత సాధించింది. హంగేరీకి చెందిన వెరోనికా మజోర్ ఒలింపిక్ రికార్డ్ 592 (294 మరియు 298) కి రెండు పాయింట్ల దూరంలో ఉన్నారు. జులై 30న జరిగిన 10మీ. మహిళా విభాగంలోనూ, 10మీ. ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీం విభాగంలో కాంస్య పతకాలు సాధించిన సంగతి తెలిసిందే. మిక్స్‌డ్ టీం విభాగంలో మనుబాకర్ షరబ్ జ్యోతి సింగ్ జోడి దక్షిణ కొరియాతో తలపడ్డారు. షూటింగ్‌లో భారత్ ఇప్పటికే 3 పతకాలను తన ఖాతాలో వేసుకుంది. మను బాకర్ రెండు కాంస్య పతకాలు సాధించగా, స్వప్నిల్ కుశల్ మరో కాంస్య పతకాన్ని సాధించారు. భారత్‌లో రెండు కాంస్యపతకాలు సాధించిన తొలి మహిళగా మను బాకర్ రికార్డు సృష్టించారు.

## 52 ఏళ్ల హాకీ చరిత్రలో ఒలింపిక్స్‌లో

# తొలిసారి ఆస్ట్రేలియాపై గెలుపు




ఒలింపిక్స్‌లో భారత హాకీజట్టు మరో విజయాన్ని సొంతం చేసుకుంది. శుక్రవారం జరిగిన గ్రూప్-బి ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 3-2గోల్స్ తేడాతో విజయం సాధించింది. దీంతో 52ఏళ్ల హాకీ చరిత్రలో ఒలింపిక్స్‌లో తొలిసారి భారతజట్టు ఆస్ట్రేలియాపై విజయాన్ని నమోదు చేసుకొంది. దీంతో గ్రూప్-ఎలో భారత్ 2వ స్థానంలో నిలిచి క్వార్టర్‌ఫైనల్‌కు చేరింఇ. గ్రూప్ లీగ్‌లో భారతజట్టు బెల్జియం చేతిలో 2-1 ఓటమి పాలై తేరుకున్న భారత జట్టు శుక్రవారం దుమ్మురేపింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో 3-2తో కంగారులకు భారత్ చెక్ పెట్టింది. తద్వారా 52 తర్వాత ఒలింపిక్స్‌లో ఆసీస్‌పై తొలి విజయం నమోదు చేసింది. 1972 తర్వాత ఆస్ట్రేలియపై భారత్‌కు ఇదే తొలి గెలుపు కావడం గమనార్హం. దీంతో ఒలింపిక్స్‌లో గ్రూప్ లీగ్ ముగిసే సరికి భారత్ 5మ్యాచుల్లో 3మ్యాచుల్లో గెలిచి ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకొని, మరో మ్యాచ్‌లో ఓటమిపాలైంది. అర్జెంటీనాతో మ్యాచ్‌ను డ్రా చేసుకున్న భారత్.. న్యూజిలాండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియాలపై విజయాలను నమోదు చేసుకొని 10పాయింట్లతో క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది. గ్రూప్‌ఎ, బిలలో టాప్4లో నిలిచిన జట్ల మధ్య నాకౌట్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

**25మీ. పిస్టల్ ఫైనల్‌కు మను :**
షూటింగ్‌లో భారత్‌కు మరో పతకానికి చేరువైంది. 10మీ. ఎయిర్ పిస్టల్, మిక్స్‌డ్ టీం విభాగాల్లో కాంస్య పతకాలు సాధించిన 22ఏళ్ల మను భాకర్.. శుక్రవారం 25మీ. పిస్టల్ విభాగంలో ఫైనల్‌కు చేరింది. 40మంది షూటర్లు పాల్గన్న క్వాలిఫికేషన్ రౌండ్‌లో మను 590పాయింట్లతో 2వ స్థానంలో నిలిచింది. హంగేరీకి చెందిన మేజర్(592పాయింట్లు) టాప్‌లో నిలువగా.. తొలి 8స్థానాల్లో నిలిచిన షూటర్ల మధ్య పతకాల పోటీ శనివారం జరగనుంది. ఇక ఆర్చరీ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సెమీస్‌కు చేరి ఆశలు రేపిన బమ్మదేవర ధీరజ్-అంకిత భకత్ జోడీ ఓటమిపాలయ్యారు. ప్రపంచ నంబర్‌వన్, దక్షిణ కొరియా జోడీ చేతిలో హోరాహోరీగా సాగిన నాలుగు సెట్ల పోరులో స్పెయిన్ జంటపై గెలుపొందిన ధీరజ్, అంకిత ద్వయం ఫైనల్ బెర్తు మాత్రం సాధించలేకపోయింది. కొరియా జంట చేతిలో 2-6తో భారత్ ఓడింది. అయితే.. భారత జోడికి ఒలింపిక్ మెడల్ గెలిచేందుకు మరో చాన్స్ ఉంది. కాంస్య పతక పోరులో అమెరికా ఆర్చర్ల టీమ్ బ్రాడీ ఎల్లిసన్, కాసే కౌఫ్‌హాల్డ్‌తో ధీరజ్, అంకిత తలపడనున్నారు. ఎల్లిసన్ ఇప్పటికే మూడు సార్లు ఒలింపిక్ మెడల్ సాధించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో కౌఫ్‌హాల్డ్ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకర్. దాంతో, ధీరజ్, అంకితలకు గట్టి పోటీ తప్పకపోవచ్చు. ఆర్చరీ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్లో దక్షిణ కొరియా, జర్మనీ జోడీలు తలపడనున్నాయి.

**టెన్నిస్ ఫైనల్‌కు అల్కరాజ్ :**
పురుషుల సింగిల్స్ ఫైనల్లోకి స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన తొలి సెమీస్‌లో అల్కరాజ్ 61, 61 తేడాతో కెనడాకు చెందిన అగర్ అలిసిమిపై వరుససెట్లలో విజయం సాధించాడు. రెండోసెమీస్ నొవాక్ జకోవిచ్(సెర్బియా), ముసెట్టి(ఇటలీ)ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ విజేతతో స్వర్ణ పతకానికి కార్లోస్ అల్కరాజ్ తలపడనున్నాడు.

**2వ స్థానానికి ఎగబాకిన అమెరికా :**
పతకాల పట్టికలో అమెరికా 2వ స్థానానికి ఎగబాకింది. శుక్రవారం అమెరికాకు మరో రెండు స్వర్ణ పతకాలు దక్కడంతో ఆ జట్టు ర్యాంక్ మెరుగైంది. దీంతో అమెరికా 9స్వర్ణాలతో సహా మొత్తం 41పతకాలతో 2వ స్థానంలో నిలిచింది. మరోవైపు తొలి వారం రోజుల పోటీలు ముగిసేసరికి చైనా 13స్వర్ణాలతో సహా మొత్తం 27పతకాలతో అగ్రస్థానంలోనే కొనసాగుతుండగా.. ఆతిథ్య ఫ్రాన్స్ 9స్వర్ణాలతో సహా 31పతకాలతో మూడోస్థానంలో ఉంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com